# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 2 సంచిక : 23 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు సోమవారం 28 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :2 ISSUE :23 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE MON 28 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# పల్లె పండుగ 3.0

## ఈ నెల 29న రామాపురంలో చంద్రబాబు, పవన్ పర్యటన

- ఈ నెల 29న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం
- నెల్లూరు జిల్లా రామాపురంలో సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ పర్యటన
- గ్రామాల అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్ల నిధులు కేటాయింపు
- పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే
- సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపు

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 29న నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. వీరి పర్యటనతో రామాపురంలో సందడి వాతావరణం నెలకొంది. రాష్ట్రంలోని పల్లెల రూపురేఖలను సమూలంగా మార్చాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించింది. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం, పారిశుధ్యం మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యం, రహదారుల నిర్మాణం వంటి కీలక పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పంచాయతీ గ్రాంట్లు, గ్రామీణాభివృద్ధి పథకాలకు పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది.

సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సభా ప్రాంగణం, భద్రతా చర్యలు, పార్కింగ్ సౌకర్యాలను నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ స్వయంగా



పర్యవేక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కూటమి నేతలు సమాయత్తమవుతున్నారు. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గంలోని జనసేన, బీజేపీ నాయకులతో సమావేశమై ప్రజా సమీకరణపై చర్చించినట్లు తెలిపారు. "ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. సెప్టెంబరు 29న రామాపురం గ్రామానికి భారీగా తరలివచ్చి 'పల్లె పండుగ 3.0'ను విజయవంతం చేయాలి" అని ఆమె ప్రజలను కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# ఆ రెండు పార్టీలతో నష్టమే..

## ఈ నెల 30న ఆధారాలతో వస్తా: విజయసాయిరెడ్డి

- ఈ నెల 30న విశాఖలో విజయసాయి రెడ్డి కీలక ప్రెస్‌మీట్
- రెండు కుటుంబ పార్టీల వల్ల రాష్ట్రానికి నష్టమంటూ ఆరోపణ
- ఆధారాలతో సహా వివరాలు బయటపెడతానని ప్రకటన
- ఉత్తరాంధ్ర సమస్యలు, మత మార్పిడులపైనా మాట్లాడనున్నట్లు వెల్లడి
- ప్రజల ముందు మరో 5 కొత్త ప్రతిపాదనలు ఉంచనున్న విజయసాయి

**పెన్ పవర్ డెస్క్:**రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయి రెడ్డి మరో కీలక ప్రెస్‌మీట్‌కు సిద్ధమయ్యారు. రాష్ట్రంలోని రెండు కుటుంబ రాజకీయ పార్టీల వల్ల ప్రయోజనం లేకపోగా, తీవ్ర నష్టం జరుగుతోందని, ఇందుకు సంబంధించిన ఆధారాలను బయటపెడతానని ఆయన ప్రకటించారు. ఈ నెల 30వ తేదీ ఉదయం 11 గంటలకు, విశాఖపట్నంలోని దసపల్లా హోటల్ వేదికగా ఈ వివరాలను వెల్లడిస్తానని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో పలు కీలక అంశాలను ప్రస్తావించనున్నట్లు విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రకు జరుగుతున్న అన్యాయం, ప్రస్తుత రాజకీయాల్లోని తెరవెనుక పొత్తులు, గిరిజనులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న మత మార్పిడుల వంటి విషయాలపై మాట్లాడతానని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజా ప్రయోజనాల

- మిగతా 2లో



## ఒకటి కాదు రెండు సార్లు మొజ్తబాపై దాడులు..

### శిథిలాల నుంచి ఆయన్ను వెలికితీశాం..

**పెన్ పవర్ డెస్క్:**ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించిన ప్రారంభంలోనే మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. ఆ దాడిలో ఆయన కుమారుడు, కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా కూడా మరణించినట్లు

- మిగతా 2లో




## దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలు..

### ప్రారంభించిన అమిత్ షా

**పెన్ పవర్ డెస్క్:** దేశ రైల్వే వ్యవస్థను ప్రధాని నరేంద్ర మోదీ సమూలంగా మార్చారని కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. గుజరాత్‌లోని సబర్మతి రైల్వేస్టేషన్‌లో దేశంలోనే మొట్టమొదటి ఎల్ఎన్‌జీ రైలును పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన

- మిగతా 2లో



## డిజిటల్ అరెస్టులపై సీబీఐ ఉక్కుపాదం..

## 10 రాష్ట్రాల్లో సోదాలు..

# ఇద్దరు అరెస్ట్

**పెన్ పవర్ డెస్క్:** దేశంలో తీవ్ర కలకలం రేపుతున్న డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరాలపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉక్కుపాదం మోపుతోంది. ఆపరేషన్ చక్ర–VI లో భాగంగా

- మిగతా 2లో

## సహనం కోల్పోయిన మంత్రి..

## ప్రతిపక్ష ఎమ్మెల్యే సహాయకుడిపై దాడి

**పెన్ పవర్ డెస్క్:** ఢిల్లీ ప్రజా పనుల శాఖ మంత్రి పర్వేశ్ వర్మ సహనం కోల్పోయారు. ప్రతిపక్ష ఆప్ ఎమ్మెల్యే జర్నైల్ సింగ్ ఎదుటే.. ఆయన వ్యక్తిగత సహాయకుడి చెంప చెళ్లుమనిపించారు. ఈ ఘటన పశ్చిమ ఢిల్లీలోని తిలక్ నగర్‌లో చోటు చేసుకుంది. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తిలక్‌నగర్‌లో ఇటీవల రోడ్డు నిర్మించారు. అయితే, దీని నాణ్యతపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో ప్రజా పనుల శాఖ మంత్రిగా ఉన్న పర్వేశ్ వర్మ రోడ్డు తనిఖీ చేపట్టేందుకు వెళ్లారు.

- మిగతా 2లో



## కూటమిలో సమన్వయమే స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం



- స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా విశాఖలో ఎన్డీఏ సమన్వయ సమావేశం
- కూటమి పార్టీల మధ్య సమన్వయం ఉండాలన్న పల్లా
- గ్రామస్థాయి నుంచి కలిసికట్టుగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం
- అనుకూలమైన అభ్యర్థులను గుర్తించాలని సమావేశంలో కీలక నిర్ణయం
- టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, ప్రజాప్రతినిధులు హాజరు

- మిగతా 2లో

## విమర్శల ఎఫెక్ట్.. వెనక్కి తగ్గిన విజయ్..

### లా అండ్ ఆర్డర్ శాఖకు ఆర్టీఐ మినహాయింపు ఉత్తర్వు రద్దు

**పెన్ పవర్ డెస్క్:** ప్రభుత్వం పబ్లిక్ (లా అండ్ ఆర్డర్) శాఖను సమాచార హక్కు చట్టం పరిధి నుంచి మినహాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వును తమిళనాడు ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. ప్రతిపక్షాలు, సీపీఎం సహా పలు వర్గాల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో ఇవాళ(సెప్టెంబర్ 27) ఈ నిర్ణయం తీసుకుంది.

- మిగతా 2లో






## ఏపీ వ్యాప్తంగా హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ దాడులు..

# 25 మూసివేత

- రాష్ట్రవ్యాప్తంగా హోటళ్లపై ఆహార భద్రతాధికారుల దాడులు
- నిబంధనల ఉల్లంఘన కారణంగా 25 హోటళ్ల మూసివేత
- మొత్తం 66 సంస్థల్లో తనిఖీలు, 30 చోట్ల కేసులు నమోదు
- మరో 45 హోటళ్లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ
- లోపాలు సరిదిద్దుకోవాలని యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు

**పెన్ పవర్ డెస్క్:**ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆహార భద్రతా విభాగం అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో తీవ్రమైన

- మిగతా 2లో

## గుంటూరులో వ్యభిచార ముఠా గుట్టురట్టు..

### నిర్వాహకురాలితో సహా ఐదుగురి అరెస్ట్

- గుంటూరులో వ్యభిచార గృహంపై పోలీసుల దాడి
- నిర్వాహకురాలితో పాటు మొత్తం ఐదుగురు అరెస్ట్
- వాట్సాప్ ద్వారా ఫొటోలు పంపి విటులను ఆకర్షిస్తున్నట్లు గుర్తింపు
- నిందితుల నుంచి 5 సెల్ ఫోన్లు స్వాధీనం
- అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# వాయుగుండం పోయె.. సూరీడు మంటల మొదలయ్యె

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో నేడు అక్కడకక్కడ వానలు పడతాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. వాయుగుండం బలహీనపడటంతో కొంత వరకూ వానలుతగ్గే అవకాశముంది. అదే సమయంలో ఉష్ణోగ్రతలు కూడా మళ్లీ పెరిగే అవకాశముంది. అలాగే ఉక్కపోత కూడా మొదలవుతుందని అంటున్నారు. రాబోయే రెండు రోజులలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం నివేదిక ప్రకారం, తెలుగు రాష్ట్రాల్లో వాయుగుండం ప్రభావం క్రమంగా బలహీనపడుతున్నప్పటికీ, అక్కడక్కడ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది.అయితే ఎక్కడా భారీ వర్షాలు మాత్రం నమోదయ్యే అవకాశాలు లేవని మాత్రం చెప్పింది. అదే సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో కొన్ని చోట్ల పిడుగులు పడే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది. బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశముంది. గంటకు నలభై నుంచి యాభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయనున్నట్లు తెలిపింది.

**వాయుగుండం బలహీనపడటంతో...**

ఆంధ్రప్రదేశ్ వాతావరణం కూడా భిన్నమైనదిగా ఉండనుంది. వాయుగుండం ప్రభావం తగ్గడంతో కొంత మేరకు వానలు తగ్గుతాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తరాంధ్రలో మాత్రం మోస్తరు వానలు పడతాయని చెప్పింది. ఇప్పటికే ఉత్తరాంధ్రలో నదులు, వాగులు ఉప్పొంగుతున్నాయి. ఒడిశా రాష్ట్రం నుంచి వస్తున్న వరదల కారణంగా నాగావళి వంటి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంట నష్టం కూడా తీవ్రంగా జరిగింది. కోస్తాంధ్ర తీరం వైపు ఉన్న వాయుగుండం ప్రభావం క్రమంగా బలహీనపడుతోంది. అయిన ప్పటికీ ఉత్తర కోస్తా మరియు కొన్ని ప్రాంతాలలో తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాయలసీమ జిల్లాల్లో మాత్రం తేలికపాటి జల్లులు పడే ఛాన్స్ ఉందని తెలిపింది. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

**అక్కడకక్కడ వానలు...**

తెలంగాణలో నేడు అక్కడకక్కడ వానలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. బలమైన గాలులు వీస్తాయని, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని చెప్పింది. కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని అంచనా. రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి.సెప్టెంబర్ 27 తర్వాత నుంచి రాష్ట్రంలో ఎండల తీవ్రత క్రమంగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే కొంత ఉక్కపోత మొదలయింది. పగటి ఉష్ణోగ్రతలు కూడా పెరిగాయి. ఎల్ నినో ప్రభావంతో ఇక ఉష్ణోగ్రతలు మరింతగా పెరుగుతాయన్న అంచనాలు వినపడుతున్నాయి.

# గుంటూరులో వ్యభిచార ముఠా గుట్టురట్టు..

గుంటూరు నగరంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఓ వ్యభిచార ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. వాట్సాప్ ద్వారా విటులను ఆకర్షిస్తూ హైటెక్ పద్ధతిలో దందా నిర్వహిస్తున్న ఇంటిపై దాడి చేసి, నిర్వాహకురాలితో సహా మొత్తం ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే, ఎస్‌బీ డీఎస్పీ ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ సీఐ పర్యవేక్షణలో పోలీసులు వ్యభిచార కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని భారత్‌పేట 7వ లైన్‌లో ఒక ఇంట్లో వ్యభిచారం జరుగుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) సిబ్బంది, అరండల్‌పేట ఎస్ఐ అశోక్ బృందంతో కలిసి ఆదివారం మధ్యాహ్నం 12:45 గంటల సమయంలో ఆ ఇంటిపై సంయుక్తంగా దాడి నిర్వహించారు.ఈ దాడిలో వ్యవస్థీకృతంగా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆ ఇంట్లో ఉన్న నలుగురు మహిళలతో పాటు, ఒక విటుడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి నుంచి 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గోరంట్లకు చెందిన పి. సాయి లక్ష్మి అలియాస్ అంజలి ఈ దందాకు నిర్వాహకురాలిగా వ్యవహరిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. విటులను ఆకర్షించేందుకు ఆమె వాట్సాప్ ద్వారా యువతుల ఫొటోలు పంపి డీల్స్ కుదుర్చుకుంటున్నట్లు పోలీసులు గుర్తించారు. అదుపులోకి తీసుకున్న ఐదుగురిని తదుపరి విచారణ, చట్టపరమైన చర్యల కోసం అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కూటమిలో సమన్వయమే స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి కార్యాచరణను ముమ్మరం చేసింది. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల మధ్య సమన్వయం సాధించి, సమష్టిగా ముందుకు సాగేందుకు అవసరమైన వ్యూహాలపై చర్చించేందుకు విశాఖలో కీలక సమావేశం జరిగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన నగరంలోని టీడీపీ జోనల్ కార్యాలయంలో ఈ భేటీని నిర్వహించారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కూటమి పార్టీల శ్రేణుల మధ్య సమన్వయమే విజయానికి అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు ప్రకటించినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమన్వయ కమిటీలను మరింత చురుగ్గా మార్చాలని సూచించారు. స్థానిక సమస్యలు, ప్రజావసరాలపై పూర్తి అవగాహన ఉండి, ప్రజల్లో ఆదరణ కలిగిన అత్యంత అనుకూలమైన అభ్యర్థులను గుర్తించడంపై దృష్టి సారించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. క్షేత్రస్థాయిలోని రాజకీయ పరిణామాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ, అందుకు అనుగుణంగా కార్యాచరణలో మార్పులు చేసుకోవాలని నేతలకు సూచించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకత్వం, కార్యకర్తల మధ్య నిరంతర సమాచార మార్పిడి ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యతను చాటాలని, సమష్టి కృషితో ఘన విజయం సాధించాలని పల్లా పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా పార్లమెంట్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఎం.ఎ. షరీఫ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, మూడు పార్టీల ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఒకటి కాదు రెండు సార్లు మొజ్తబాపై దాడులు..

- మొదటి పేజి తరువాయి

తొలుత వార్తలు వచ్చినప్పటికీ.. దాడుల నుంచి ఆయన త్రుటిలో బయటపడినట్లు ఇరాన్ వెల్లడించింది. ఫిబ్రవరిలో జరిగిన ఈ ఘటన గురించి ఇరాన్ అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ సభ్యుడు మొహ్సెన్ హెయ్‌దరీ తాజాగా కీలక విషయాలు వెల్లడించారు. తమ అగ్రనేతపై దాడి జరిగింది ఒకసారి మాత్రమే కాదని.. రెండు సార్లు అమెరికా ఆయనను లక్ష్యంగా చేసుకుందని తెలిపారు. 'అలీ ఖమేనీ సహా కీలక నేతలు ఓ భవనంలో సమావేశమైన సమయంలో అమెరికా దాడులు (ఖూ ర్‌తీఅనివం) చేసింది. ఈ ఘటనలో మాజీ సుప్రీం నేత ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన మొజ్తబాను వైద్యం కోసం వెంటనే ఓ ఆస్పత్రికి తరలించాం. అనంతరం అమెరికా-ఇజ్రాయెల్ దళాలు ఆ ఆస్పత్రిపై కూడా విరుచుకుపడ్డారు. దీంతో అది పూర్తిగా ధ్వంసమయ్యింది. కొన్ని గంటల పాటు శ్రమించి మా బలగాలు శిథిలాల నుంచి మొజ్తబాను బయటకు తీశారు. కొన ఊపిరితో ఉన్న ఆయనను మరో సురక్షిత ప్రాంతానికి తరలించి చికిత్స అందించాం. బహిరంగంగా ప్రకటించే వరకు.. ఆయనను తదుపరి సుప్రీంగా ఎన్నుకున్న విషయం కూడా మొజ్తబాకు తెలియదు. తర్వాత దానిని ఆయన అంగీకరించక తప్పలేదు.

ఇరాన్‌కు కొత్త నాయకుడిని ఎన్నుకోవడానికి నియమించిన కమిటీ నేతలను కూడా అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యం చేసుకున్నాయి. వారు తరచూ సమావేశమయ్యే ఖోమ్ సెక్రటేరియట్‌పై దాడి చేశాయి. దీంతో వారిలో 8మంది ప్రాణాలు కోల్పోయారు. మొజ్తబా (వీశీయ్ఖుఖు ఖష్త్ఖుఎవఅవఙ)ను సుప్రీం నేతగా ఎన్నుకోవడానికి రూపొందించిన నివేదికలు, సిఫార్సులు కాలి బూడిదయ్యాయి. అదే సమయంలో ఆయనను సుప్రీంగా ఎన్నుకోవద్దని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. అయినప్పటికీ మొజ్తబానే దేశాన్ని ముందుకు నడిపించగలడని భావించి మా నాయకుడిగా ఎన్నుకున్నాం' అని మొహ్సెన్ హెయ్‌దరీ ఖతార్ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

# డిజిటల్ అరెస్టులపై సీబీఐ ఉక్కుపాదం.. 10 రాష్ట్రాల్లో సోదాలు.. ఇద్దరు అరెస్ట్

- మొదటి పేజి తరువాయి

గుజరాత్‌కు చెందిన రూ.11.42 కోట్ల భారీ డిజిటల్ అరెస్ట్ కేసుకు సంబంధించి 10 రాష్ట్రాల్లోని 22 ప్రాంతాల్లో సీబీఐ శనివారం విస్తృత సోదాలు నిర్వహించి, ఇద్దరు కీలక నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించింది.

**మూడు నెలల పాటు డిజిటల్ అరెస్ట్:**

ఈ కేసులో సైబర్ నేరగాళ్లు పోలీసు అధికారులు, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులమంటూ బాధితుడిని నమ్మించి, ఏకంగా మూడు నెలల పాటు 'డిజిటల్ అరెస్ట్' పేరుతో భయభ్రాంతులకు గురిచేశారు. ఆపై తమ ఆధీనంలో ఉన్న వివిధ బ్యాంక్ ఖాతాలకు రూ. 11.42 కోట్లు బదిలీ చేయించుకున్నారు. కేసు నమోదు చేసుకున్న సీబీఐ రంగంలోకి దిగింది. సోదాల అనంతరం ఈ సైబర్ ముఠాలో కీలక పాత్ర పోషించిన హిమాంశు ప్రసాద్, యూనిస్ బిశ్వాస్ అనే ఇద్దరు నిందితులను సీబీఐ అరెస్ట్ చేసింది. వీరు 'వీ/o Hexaquest Global Pvt. Ltd' కంపెనీ బ్యాంక్ ఖాతాను ఉపయోగించి బాధితుడి నుంచి రూ. 2.5 కోట్లు పొందినట్లు, నిధులను ఇతర ఖాతాలకు మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. సోదాల్లో

కీలక బ్యాంకింగ్ పత్రాలు, డిజిటల్ పరికరాలు, మోసపూరిత చాటింగ్‌లు, ఎపికె ఫైళ్లను సీబీఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

**సీబీఐ ముమ్మర చర్యలు:**

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఈ సైబర్ నేర ముఠాలపై కఠిన చర్యలు చేపడుతోంది. ఆపరేషన్ చక్ర-ఎ× లో భాగంగా గత 30 రోజుల్లో సీబీఐ 22 రాష్ట్రాల్లో 142 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించి

17 మంది నిందితులను అరెస్ట్ చేసింది. ఈ సందర్భంగా సీబీఐ దేశ ప్రజలను అప్రమత్తం చేసింది. పోలీసులు, సీబీఐ లేదా ఇతర ప్రభుత్వ సంస్థలేవీ ఎవరినీ ఫోన్ లేదా వీడియో కాల్స్ ద్వారా డిజిటల్ అరెస్ట్ చేయవని, డబ్బులు డిమాండ్ చేయవని స్పష్టం చేసింది. ఇలాంటి నకిలీ కాల్స్ వస్తే వెంటనే కట్ చేసి 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని సీబీఐ కోరింది.

# విమర్శల ఎఫెక్ట్.. వెనక్కి తగ్గిన విజయ్..

## లా అండ్ ఆర్డర్ శాఖకు ఆర్టీఐ మినహాయింపు ఉత్తర్వు రద్దు

- మొదటి పేజి తరువాయి

సెప్టెంబర్ 21న మానవ వనరుల నిర్వహణ శాఖ జారీ చేసిన ఉత్తర్వులో లా అండ్ ఆర్డర్ శాఖను ఇంటెలిజెన్స్, సెక్యూరిటీ సంస్థగా పేర్కొంటూ ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 24(4) కింద మినహాయింపు కల్పించారు. అయితే ఈ నిర్ణయంపై రాజకీయంగా తీవ్ర దుమారం రేగింది. లేటెస్ట్ గా మానవ వనరుల నిర్వహణ శాఖ మరో ఉత్తర్వు జారీ చేసి.. సెప్టెంబర్ 21న ఇచ్చిన మినహాయింపు ఉత్తర్వు రద్దయిందని స్పష్టం చేసింది. దీంతో పబ్లిక్ (లా అండ్ ఆర్డర్) శాఖకు ఆర్టీఐ మినహాయింపు ఇక వర్తించదు.పబ్లిక్ (లా అండ్ ఆర్డర్) శాఖ పరిధిలో సామాజిక, కుల ఘర్షణలు, రాజకీయ ఆందోళనలు, నిర్బంధ నిర్బంధాలు, కస్టడీ మరణాలు, పోలీసులపై వేధింపులు, హింస ఆరోపణలు వంటి కీలక అంశాలు ఉంటాయి.ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 24 ప్రకారం ప్రభుత్వం నిర్దిష్ట ఇంటెలిజెన్స్, సెక్యూరిటీ సంస్థలకు మినహాయింపు ఇవ్వవచ్చు. అయితే అవినీతి, మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన సమాచారానికి పరిమిత మినహాయింపులు మాత్రమే ఉంటాయి.

ఈ ఉత్తర్వుపై సీపీఎం ఎంపీ ఎస్. వెంకటేశన్ తీవ్రంగా స్పందించారు. లా అండ్ ఆర్డర్‌కు సంబంధించిన అంశాలను ఆర్టీఐ పరిధి నుంచి తప్పించడం వల్ల ప్రభుత్వ చర్యలపై ప్రజల పర్యవేక్షణ తగ్గుతుందని ఆయన ఆరోపించారు.కాలేజీ క్యాంపస్‌లలో విద్యార్థుల అరెస్టులు, నిరసనల అణచివేత, కస్టడీ మరణాలు వంటి అంశాలను ప్రస్తావిస్తూ.. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డీఎంకే ప్రతినిధి శరవణన్ కూడా ప్రభుత్వంపై విమర్శలు చేశారు. రాష్ట్రంలోని నేరాల గణాంకాలపై ప్రశ్నలు అడగకుండా ఉండేందుకే ఈ మార్పు తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు.

ప్రస్తుతం సెప్టెంబర్ 21న జారీ చేసిన ఆర్టీఐ మినహాయింపు ఉత్తర్వు రద్దు కావడంతో పబ్లిక్ (లా అండ్ ఆర్డర్) శాఖకు సంబంధించిన సమాచారంపై ఆర్టీఐ చట్టం కింద దరఖాస్తులు చేసుకునే అవకాశం కొనసాగుతుంది.

# ఆ రెండు పార్టీలతో నష్టమే..

- మొదటి పేజి తరువాయి

దృష్ట్యా మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాలని ఆయన ఆహ్వానించారు.ఇప్పటికే విజయవాడ, అనంతపురంలో నిర్వహించిన ప్రెస్‌మీట్ల ద్వారా 10 ప్రతిపాదనలను ప్రజల ముందు ఉంచినట్లు ఆయన గుర్తుచేశారు. తాజాగా విశాఖ సమావేశంలో మరో 5 కొత్త ప్రతిపాదనలను ముందుకు తేనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు విజయసాయి రెడ్డి తన సోషల్ మీడియా ఖాతాలో ఓ ప్రకటన విడుదల చేశారు.

# దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలు..

- మొదటి పేజి తరువాయి

సభలో ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ తన పాలనలో కుంభకోణాలు తప్ప ఇంకేమీ చేయలేదని విమర్శించారు. మరోవైపు.. గత 12 ఏళ్లలో మోదీపై ఎవరూ అవినీతి ఆరోపణలు చేయలేకపోయారని అన్నారు. అర్థరహితంగా మాట్లాడే హస్తం పార్టీని.. వాస్తవాలు, గణాంకాల ఆధారంగా చర్చకు రావాలని సవాలు చేయాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.

"2014లో మోదీ ) అధికారంలోకి వచ్చినప్పటి నుంచి.. రైల్వే వ్యవస్థలో అనేక కొత్త సదుపాయాలను కల్పించి, దానిని ఆధునికీకరించారు. ప్రత్యేక సరకు రవాణా కారిడార్, రాపిడ్ రైల్ సిస్టమ్, అత్యాధునిక స్టేషన్లకు శ్రీకారం చుట్టారు. హైడ్రోజన్‌తో నడిచే రైలును ప్రారంభించడం ద్వారా.. ప్రపంచంలో ఆ సాంకేతికత కలిగిన నాలుగు దేశాల సరసన భారత్‌ను నిలిపారు. ముంబయి నుంచి వడోదర వరకు మొట్టమొదటి లాంగ్ డబుల్ స్టాక్ కంటైనర్ రైలు ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయింది. 11 వేల కిలోమీటర్ల రైలు కారిడార్‌ను నాలుగు ట్రాక్‌ల నెట్‌వర్క్‌గా మార్చుతున్నాం" అని అమిత్ షా తెలిపారు.

**ఉగ్రవాదాన్ని ఉపేక్షించబోం.. 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ**

"2015-16లో రైల్వేలు 293 కోట్ల లీటర్ల డీజిల్‌ను వినియోగించాయి. 2024-25 నాటికి అది 108 కోట్ల లీటర్లకు తగ్గింది. 2030 నాటికి సున్నాకి తగ్గిస్తాం. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుంది. 2010-11లో ఏటా కేవలం 75 కి.మీ. మేర రైల్వే మార్గాల విద్యుదీకరణ జరగగా.. 2023-24 నాటికి ఆ సంఖ్య 7,188 కి.మీ.కి పెరిగింది. 99.6 శాతం రైల్వే నెట్‌వర్క్ విద్యుదీకరణ పూర్తయ్యింది" అని అమిత్ షా వెల్లడించారు. ఇదిలా ఉండగా.. ఈ కొత్త రైలు ఎల్ఎన్‌జీ (లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్), డీజిల్ రెండింటిపై నడుస్తుంది. డీజిల్ వినియోగంలో సుమారు 40 శాతాన్ని ఎల్ఎన్‌జీతో భర్తీ చేస్తుంది. డీజిల్ వినియోగం, ఇంధన ఖర్చులు, ఉద్గారాలను తగ్గించడమే లక్ష్యంగా దీన్ని ప్రవేశపెట్టారు.

# సహనం కోల్పోయిన మంత్రి.. ప్రతిపక్ష ఎమ్మెల్యే సహాయకుడిపై దాడి

- మొదటి పేజి తరువాయి

స్థానిక ఆప్ ఎమ్మెల్యే జర్నైల్ సింగ్ కూడా ఆయనతో ఉన్నారు.మంత్రి ఎదుటే.. ఎమ్మెల్యే జర్నైల్ రోడ్డును చేత్తోనే తవ్వి ఓ పెళ్లను బయటకు తీశారు. 'చూశారా? మంత్రి గారూ.. మీరు ఎంత నాసిరకంగా రోడ్డు వేయించారో' అంటూ ఆయనకే చూపించారు. 'గత 15 ఏళ్లుగా మీరు అధికారంలో ఉన్నారు కదా.. అప్పుడు మీరు చేయలేని పని మేం చేశాం సంతోషించు' అని మంత్రి చెబుతుండగా.. 'అయితే.. కనీసం 15 రోజులైనా పూర్తవకుండానే చెడిపోయేంత నాసిరకంగా వేస్తారా?' అని ఎమ్మెల్యే ఎదురు ప్రశ్నించారు. ఆయన్ని సముదాయిస్తూ.. మంత్రి ముందుకెళ్లే ప్రయత్నం చేశారు. రోడ్డు పెళ్లను చేత్తో పట్టుకొని ఎమ్మెల్యే ఆయన్ని అనుసరించారు. ఎదురుగా.. ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు ఫోన్‌లో ఈ ఘటనను రికార్డు చేస్తున్నాడు. సహనం కోల్పోయిన మంత్రి ఫోన్‌ను పక్కకు నెట్టేసి.. అతడి చెంపపై కొట్టారు. అతడు కూడా మంత్రి మీదకి దూసుకెళ్లడంతో.. పోలీసు సిబ్బంది పక్కకి తీసుకెళ్లిపోయారు. అక్కడున్న ఆప్ నేతలు, కార్యకర్తలు మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**అందుకే కొట్టా: మంత్రి పర్వేశ్ వర్మ**

ఈ ఘటనపై మంత్రి పర్వేశ్ వర్మ స్పందిస్తూ.. తన చర్యను సమర్థించుకున్నారు. తిలక్‌నగర్ వెళ్లగానే.. ఎమ్మెల్యే జర్నైల్ సింగ్ తన అనుచరులతో అక్కడికి వచ్చి రాద్ధాంతం చేశారని అన్నారు. వారిలో ఒకరు తన కుటుంబ సభ్యులను దూషించాడని.. అందుకే కోపంతో కొట్టానని చెప్పారు. తన స్థానంలో ఎవరున్నా.. అదేపని చేస్తారని సమర్థించుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా ఎక్స్‌లో పోస్టు చేశారు. మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# ఏపీ వ్యాప్తంగా హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ దాడులు.. 25 మూసివేత

- మొదటి పేజి తరువాయి

ఉల్లంఘనలు బయటపడటంతో 25 సంస్థలను తక్షణమే మూసివేయించారు.రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ఏకకాలంలో 66 హోటళ్లు, ఇతర ఆహార విక్రయశాలల్లో అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల వివరాలతో కూడిన నివేదికను వైద్యారోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్‌కు అధికారులు సమర్పించారు. వైద్యారోగ్య శాఖ కార్యదర్శి జి. వీరపాండియన్, ఆహార భద్రతా విభాగం డైరెక్టర్ జనరల్ సి. అరుణ్ బాబు పర్యవేక్షణలో ఈ ఆకస్మిక తనిఖీలు జరిగాయి. జాయింట్ ఫుడ్ కంట్రోలర్ బి. శ్రీనివాస్ నేతృత్వంలోని బృందాల్లో 40 మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, 13 మంది అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్లు పాల్గొన్నారు.నిబంధనలు పాటించని కారణంగా మూసివేసిన వాటిలో అనకాపల్లిలోని ఓ ధాబా, నెల్లూరు జొన్నవాడ రోడ్డులోని మరో ధాబా, నెల్లూరు ట్రంక్ రోడ్డులోని ఓ హోటల్, విశాఖపట్నం ఎంవీపీ కాలనీలోని టిఫిన్ సెంటర్, తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ భోజనశాల ఉన్నాయి.వీటితో పాటు, స్వల్ప ఉల్లంఘనలు గుర్తించిన మరో 45 సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. వివిధ రకాల నిబంధనల ఉల్లంఘనల కింద మొత్తం 30 కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. మూసివేసిన హోటళ్ల యాజమాన్యాలు ఆహార భద్రతా నిబంధనల ప్రకారం అవసరమైన మార్పులు చేసుకోవాలని, లోపాలను సరిదిద్దుకున్న తర్వాతే తిరిగి తెరుచుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులోనూ ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని ఉన్నతాధికారులు హెచ్చరించారు.

## పల్లె పండుగ--3.0 ముఖ్యమంత్రి సభకు
## న సమీకరణ పై ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమీక్ష

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 27**

ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం రామాపురం గ్రామంలో ఈ నెల 29న జరగనున్న పల్లె పండుగ--3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కూటమి శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే ఈ కార్యక్రమానికి సంబంధించి కనిగిరి నియోజకవర్గ జన సమీకరణ ఇన్‌చార్జిగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



పామూరు పట్టణంలోని పువ్వాడి కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కార్యక్రమానికి ప్రజలను పెద్దఎత్తున సమీకరించడం, నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. పల్లె పండుగ--3.0ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సూచించినారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# ఘనంగా విశ్వనరుడు గుర్రం జాషువా జయంతి

## భీమన్న పురస్కార గ్రహీత భూసురపల్లి అభినందన సభ





**ఒంగోలు కల్చరల్, పెన్ పవర్ సెప్టెంబర్ 27**

ఒంగోలులోని శివప్రసాద్ కాలనీ కొత్తడొంక నందుగల పి.జి.యన్.ఎఫ్ (స్త్రీ శక్తి సదన్)భవన్లో 27వ తేదీ ఆదివారం ఉదయం నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం), కళామిత్రమండలి(తెలుగు లోగిలి) సంస్థల సంయుక్త నిర్వహణలో నవయుగ కవి చక్రవర్తి,విశ్వ కవి, కవికోకిల గుర్రం జాషువా 131వ జయంతిని, మహాకవి బోయి భీమన్న జీవన సాఫల్య పురస్కార గ్రహీత కళారత్న,సరస్వతీపుత్ర బిరుదాంకితులు డా. భూసురపల్లి వెంకటేశ్వర్లు అభినందన సభను ఘనంగా నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు శ్రీమతి తేళ్ళ అరుణ మాట్లాడుతూ గుర్రం జాషువా కవిత్వాన్నే ఆయుధంగా చేసుకొని మూఢాచారాలపై తిరగబడ్డ మహాకవియని పేర్కొన్నారు.నేటి అభినందన సభకు కారకులైన ప్రముఖ సంగీత విద్వాంసులు,సాహితీ వేత్త, విమర్శకులు, డా.బోయి భీమన్న రాష్ట్ర ప్రభుత్వ పురస్కార గ్రహీత భూసురపల్లి వెంకటేశ్వర్లును సత్కరించు కోవడం అంటే సాక్షాత్తూ సరస్వతీ పుత్రుడ్ని సత్కరించు కోవడమేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డా.నాగభైరవ ఆదినారాయణ జాషువా గురించి మాట్లాడుతూ సంఘ సంస్కరణలనే తన కావ్య లక్షణాలుగా పేర్కొంటూ వర్గ సంఘర్షణ, ఆర్థిక ఉద్దేశాలు,దోపిడి వర్గాలపై తిరుగుబాటు చేసిన అభ్యుదయ వాదియని ప్రశంసించారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు డా.చాపల వంశీకృష్ణ, డా.శాంతకుమారి దంపతులు మాట్లాడుతూ ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న విధివంచితులైన ఎందరో స్త్రీలను హక్కున చేర్చుకుని వారి కోసం"స్త్రీశక్తి సదన్ను"నిర్వహిస్తూ మరోవైపు సాహిత్య సేవ,సామాజిక సేవ చేస్తున్న అరుణను అభినందించారు. కళామిత్రమండలి సంస్థ జాతీయ అధ్యక్షులు డా.నూనె అంకమ్మరావు మాట్లాడుతూ శ్రామికులు, పీడితుల పక్షాన నిలబడటమే గాక సమాజంచే అల్పంగా చూడబడిన వాటిని కవితా వస్తువులుగా ఎంచుకొని వాటిని కావ్య కన్యకలుగా మలచిన మానవతావాది జాషువా అని పేర్కొన్నారు. నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి ప్రసంగిస్తూ జాషువా తన జీవితాన్ని శాశ్వత సత్యాలను, మానవత్వాన్ని చెప్పే దిశగా నడిపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. శ్రీకృష్ణ దేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ వడగాల్పు నాజీవితమైతే వెన్నెల నా కవిత్వం అంటూ చీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందిన గొప్ప వ్యక్తి జాషువా అని కీర్తించారు.ప్రముఖ పద్యకవి డి.వి.యం.సత్య నారాయణ భూసురపల్లి గురించి , ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భీమన్న పురస్కారం పొందిన సందర్భంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ బోయి భీమన్న జీవన సాఫల్య పురస్కార గ్రహీత డా.భూసురపల్లి వెంకటేశ్వర్లును అందరూ ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీత భూసురపల్లి మాట్లాడుతూ నాకు బోయి భీమన్న జీవన సాఫల్య పురస్కారం రావడం అదృష్టంగా భావిస్తున్నానని, నామీద అభిమానంతో ఇంతమంది ఒంగోలుకు ఆహ్వానించి ఇంత ఘనంగా సత్కరించడం చాలా గొప్ప అనుభూతి నిచ్చిందని తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ జాషువా గురించి వివరణాత్మక ,విశ్లేషణాత్మక ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పరాంకుశం కృష్ణవేణి,బీరం అరుణలు నిర్వహణ సహకారాన్ని అందించగా, రామచంద్రుని లక్ష్మీ వందన సమర్పణ చేశారు.ఇంకా ఈకార్యక్రమంలో డా .బీరం సుందరరావు,యు.వి.రత్నం, మిడసల మల్లికార్జునరావు, కేయస్వీ ప్రసాద్,కె.బాలకోటయ్య, నూకతోటీ శరత్ బాబు పి.భాస్కర్, తమ్మిశెట్టి రమాదేవి, నాళం నరసమ్మ,గుంటూరు సత్యనారాయణ,ఓరుగంటి ప్రసాద్ , జంధ్యాల కామేశ్వరి, జి.పద్మజ, మీనుగ సునీత, సోమరాజు సీతా అరుణ, రాధా మనో రంజని దేవి, బండారు సునీత, కొలకలూరి విద్యాధర చక్రవర్తి తదితరులు పాల్గొని భూసురపల్లిని ఘనంగా సత్కరించారు సభలో ముందుగా జాషువా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## వివాహిత ఆడపిల్లలకు ఆర్ అండ్ ఆర్
# ప్యాకేజీ నిరాకరణ చట్టవిరుద్ధం

### ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి కంకణాల రమాదేవి

**మార్కాపురం, పెన్ పవర్ సెప్టెంబర్ 27**





పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు 2013 భూసేకరణ, పునరావాస చట్టం ప్రకారం వివాహమైన ఆడపిల్లలకు కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించాలని అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర సహాయ కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు.పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసిత గ్రామాల్లో 18 ఏళ్లు నిండిన ఆడ, మగ పిల్లలందరికీ 2013 చట్టం ప్రకారం ప్యాకేజీ ఇవ్వాల్సి ఉందన్నారు. ఆగస్టు 31, 2026 నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ రూ.2 లక్షల ప్యాకేజీ ఇస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగస్టు 28న ప్రకటించారని గుర్తు చేశారు.అయితే మార్కాపురం జిల్లా కలెక్టర్ వివాహిత ఆడపిల్లలకు ప్యాకేజీ ఇవ్వడం కుదరదని చెప్పడం, వినతి పత్రాలు స్వీకరించడానికి నిరాకరించడం చట్ట ఉల్లంఘనే అవుతుందని ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు.తండ్రి నిర్వాసితుడు అయినప్పుడు పిల్లలు నిర్వాసితులు కాకుండా ఎలా ఉంటారని ప్రశ్నించారు. బేషరతుగా వివాహిత ఆడపిల్లలందరికీ ఆర్ అండ్ ఆర్ చట్టం ప్రకారం ప్యాకేజీ చెల్లించాలని, లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మార్కాపురం జిల్లా కార్యదర్శి దగ్గుపాటి సోమయ్య, నిర్వాసిత మహిళలు లక్ష్మీ రాజ్యం, దుగ్గి ధనలక్ష్మి, తిరువాయిపాటి ఛాయాదేవి, పందిటి పెద్ద మార్తమ్మ, మీనిక భూలక్ష్మి, పరిశినేని చెన్నకేశవమ్మ, నిర్వాసిత సంఘం కార్యకర్తలు దర్శనం జీవనరాజు, చిలకా రాజు, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు ఏనుగుల సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు తరలిరండి

### - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 27**

ఈనెల 29వ తేదీన ఉదయగిరి నియోజకవర్గంలో జరగబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు ఉలవపాడు మండలం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. ఉలవపాడులో ఆదివారం సాయంత్రం టిడిపి శ్రేణులతో ఎమ్మెల్యే నాగేశ్వరరావు సమావేశం అయ్యారు. ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి సహా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ హాజరవుతున్నారని చెప్పారు. ఉలవపాడు మండలానికి 15 ఆర్టీసీ బస్సులు కేటాయించామని, అన్ని గ్రామాల్లో నేతలు, కార్యకర్తలు తరలివచ్చి సీఎం పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో మండల పరిశీలకురాలు, వాడవల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యురాలు గుండవరపు పద్మావతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమ్మనబ్రోలు మాధవ, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ పోలుబోయిన శ్రీనివాసులు, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మద్దసాని మహేంద్ర, కార్యదర్శి దార్ల యలమందమ్మ, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప అభియాన్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

## ప్రజాసేవే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం -కొండిశెట్టి వెంకటరమణయ్య

**సి.ఎస్.పురం, పెన్ పవర్ సెప్టెంబర్ 27**

ప్రజాసేవే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు మండల బిజెపి ఇంచార్జ్ కొండిశెట్టి వెంకట రమణయ్య అన్నారు ప్రధాని నరేంద్ర మోదీ ప్రధానిగా 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా సి ఎస్ పురం మండల కేంద్రం లోని బెల్లంకొండ విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పిలుపు మేరకు, జిల్లా బిజెపి అధ్యక్షులు పి.వి. కృష్ణారావు సూచనలతో మండల బిజెపి అధ్యక్షులు పాశం రామకృష్ణ ఆధ్వర్యంలో బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మండల బిజెపి ఇన్చార్జి కొండిశెట్టి వెంకటరమణయ్య సౌజన్యంతో, పామూరు శ్రీ వెంకటేశ్వర వైద్యశాల సహకారంతో ఏర్పాటు చేసిన శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శిబిరంలో ఒంగోలుకు చెందిన ఎముకల శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ పి. శ్రీనాథ్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ వై. శ్రీనివాసరావు, డాక్టర్ కొట్టే సురేష్, దంత వైద్య నిపుణులు కాలే వెంకట్, ఫిజియోథెరపీ నిపుణులు డాక్టర్ ఎస్. శ్రీనివాసమూర్తి, కె. గౌతమి పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి వైద్య సలహాలు, సూచనలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొండిశెట్టి వెంకటరమణయ్య





మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర బీజేపీ ఆదేశాల మేరకు నెల రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సి.ఎస్. పురంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ వికసిత్ భారత్-2047 లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకారం అం దిస్తూ సంక్షేమ పథకాలు పలు అభివృద్ధి ప్రాజెక్టు లకు తోడ్పాటు అందిస్తుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మాదినేని లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు నరాల శ్రీనివాసులురెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జాజం సుబ్బయ్య, హెచ్ఎం పాడు ఇన్చార్జి తిప్పలూరి శ్రీనివాసులు, బిజెపి నాయకులు నర్సింహులు ఎలమంద వెలుగొండయ్య, కెసి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో ఘనంగా 2కె రన్ -హృదయ ఆరోగ్యంపై యువతకు అవగాహన

**కందుకూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 27**

ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కందుకూరు పట్టణంలో మన రైతన్న ఫౌండేషన్, ఎడ్లూరుపాడు, శారదా నర్సింగ్ హోమ్, కందుకూరు ఆధ్వర్యంలో ఆదివారం 2కె రన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 700 మందికి పైగా యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రజల్లో ఆరోగ్యం, గుండె ఆరోగ్యంపై అవగాహనతో పాటు సామాజిక స్పృహ పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ 2కె రన్‌ను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యాయామం, క్రమబద్ధమైన ఆహారం, గుండె సంబంధిత వ్యాధుల నివారణపై యువతకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రకాశం



ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు అందించిన సహకారం ప్రశంసనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన రైతన్న ఫౌండేషన్ చైర్మన్ కోటేశ్వరరావు, శారదా నర్సింగ్ హోమ్ అధినేత



డాక్టర్ జి. వెంకటేష్, గుండవరపు నరసింహారావుతో పాటు పలువురు ఆరోగ్య నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేటి తరానికి ఆరోగ్య పరిరక్షణపై ముఖ్యమైన సలహాలు, సూచనలు అందించారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో 2కె రన్ సందడిగా సాగింది.

# నారాయణస్వామికి భక్తిశ్రద్ధలతో అభిషేకం, గోపూజ,మహా నైవేద్యం

**సి ఎస్ పురం, పెన్ పవర్ సెప్టెంబర్ 27**

జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు నారాయణస్వామికి ప్రీతికమైన రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో వేద పండితులు మంకాల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ సంప్రదాయాలను అనుసరించి శాస్త్రోక్తంగా అభిషేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి వివిధ పూజా ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్ పాటు శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను పట్టు





వస్త్రాలు, పుష్పమాలలతో అలంకరించారు. వివిధ రకాల పూలతో చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం గోశాలలో గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు తదుపరి స్వామివారికి మహా నైవేద్యం సమర్పించారు మేళతాళాల వేదమంత్రోత్సవాల్లో భక్తుల నారాయణస్వామి నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సీఎం సభను జయప్రదం చేయండి



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 27:**

ఈనెల 29వ తేదీన ఉదయగిరి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా.... జన సమీకరణ పై కందుకూరులో టిడిపి కార్యాలయంలో ఆదివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ పరిశీలకురాలు ఎం.శ్రావణి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లె పండుగ 3.0 ప్రారంభానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ హాజరవుతున్నారని చెప్పారు. కందుకూరు పట్టణం నుంచి అత్యధికంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివిచ్చే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సై కలిసి సన్మానించిన మండల పాస్టర్స్ మరియు ఇవాంజిలిస్ట్స్ అసోసియేషన్



**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 27**

మండల కేంద్రంలోని నూతనముగా విచ్చేసిన ఎస్సై జె.నాగరాజు మండల పాస్టర్స్ మరియు ఇవాంజిలిస్ట్స్ అసోసియేషన్ లోని దేవుని దాసులందరు మర్యాదపూర్వకంగా కలిసి శాల్వా మరియు పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మిషనరీ బుట్టి పాల్ స్పర్జన్, గౌరవ అధ్యక్షులు రెవరెండ్ సింగా యేసుదానం,సెక్రటరీ పాస్టర్ మేడిపల్లి అశోక్ కుమార్, ట్రెజరర్ రెవరెండ్ యలకపాటి రంజిత్ రాజ్ మరియు కమిటీ పెద్దలు,యూనియన్ లోని సేవకులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు త్వరలో భగవద్గీత.. శతక పద్య కంఠస్థ పోటీలు

**– శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి**



**ఒంగోలు కల్చరల్, పెన్ పవర్ సెప్టెంబర్ 27**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గో క్షేత్ర భవనంలో ఆదివారం ఏర్పాటైన శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో పాల్గొన్న విద్యార్థులు భగవద్గీత శ్లోకాలతోపాటు భాగవత రామాయణ సంబంధమైన కథలను చెప్పి ఆకట్టుకున్నారు. శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ శ్రీ గిరి చిన్మయ బాలవిహార్ విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలతో పాటు శతక పద్య కంఠస్థ పోటీలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎం వి ఎస్ శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు భగవద్గీత శ్లోకాలు నేర్చుకోవడం తోపాటు భగవద్గీతావధానములు గా రూపొందేందుకు పట్టుదలతో కృషి చేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ను కలిసిన వైసిపి నాయకులు

**సి ఎస్ పురం, పెన్ పవర్ సెప్టెంబర్ 27**

కనిగిరి పట్టణానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు కనిగిరి లోని కదిరి క్యాంపు కార్యాలయంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్ జిలాని, మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్, షేక్ రషీద్, షేక్ రహిమాన్,మార్తాల రాముడ్డి, ముత్యాల ప్రతాప్ తదితరులు ఉన్నారు.



# ఉద్యోగుల హక్కుల గొంతుక

## తోట సుధాకర్ ప్రసాద్



**ఒంగోలు కలెక్టరేట్, పెన్ పవర్ సెప్టెంబర్ 27**

రెవిన్యూ ఉద్యోగుల హక్కుల కోసం వారి సమస్యల కోసం నిరంతరం పోరాడిన ఉద్యోగుల హక్కుల గొంతుక తోట సుధాకర్ ప్రసాద్ అని ప్రకాశం జిల్లా రెవెన్యూ ఉద్యోగులు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఆదివారం స్థానిక ఏపీఆర్ఎస్ఏ జిల్లా కార్యాలయంలో సుధాకర్ ప్రసాద్ వర్ధంతి వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఆర్ఎస్ఏ నాయకులు మాట్లాడుతూ నేటి రెవిన్యూ ఉద్యోగులకు స్ఫూర్తిదాయకం దివంగత తోట సుధాకర్ ప్రసాద్ అని పలువురు అసోసియేషన్ నాయకులు,రెవెన్యూ ఉద్యోగులు,విశ్రాంత ఉద్యోగులు కొనియాడారు. సుధాకర్ ప్రసాద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉద్యోగస్తుల కోసం అహర్నిశలు శ్రమించి, వారి శ్రేయస్సు కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. సుధాకర్ ప్రసాద్ తో తమకున్న అనుబంధాన్ని రెవెన్యూ ఉద్యోగులు స్మరించుకున్నారు. వారు ఉద్యోగుల కోసం చేసిన పోరాటాలు నేటి నాయకత్వానికి స్ఫూర్తి దాయకం అని పేర్కొన్నారు. ఒంగోలులో జరిగిన రెవెన్యూ ఉద్యోగులు సమావేశంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరం అని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రకాశం జిల్లా ఒంగోలులో తోట సుధాకర్ ప్రసాద్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అసోసియేషన్ పూర్వపు నాయకులు గుర్తు చేశారు. ఆయన ఆశయాలను ఏపీఆర్ఎస్ఏ కొనసాగిస్తుందని తెలిపారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులను అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ రామచంద్రని వాసుదేవరావు, జిల్లా కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, కలెక్టరేట్ అధ్యక్షులు బి.సత్యసాయి శ్రీనివాస్, ఎన్ వి బి. రాజేష్, ఒంగోలు డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, రాము, రాజు, ప్రశాంత్ నాయుడు, రాజేష్, కే.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు కేఎల్. నరసింహారావు, శెట్టి గోపి, పేరయ్య, కోటేశ్వరావు, శాస్త్రి, తోటకూర ప్రభాకర్ ప్రభాకర్, రవి, ఆంజనేయులు, నీలకంఠేశ్వరరావు, శివకుమార్, పేరయ్య, కందుకూరు డివిజన్ అధ్యక్షులు విజయభాస్కర్, నారాయణరెడ్డి,వీఆర్వో, వీఆర్ఏ సంఘ నాయకులు, పాల్గొన్నారు.

# విశ్వ కవితా ఖడ్గం మహాకవి గుర్రం జాషువా

**–కుల, మత వివక్షపై కలంతో పోరాడిన నవయుగ కవి చక్రవర్తి –డా. బద్దిపూడి జయరావు**

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 27**



మహాకవి గుర్రం జాషువా 131వ జయంతి సందర్భంగా ఆయన సాహిత్య సేవలను స్మరించుకోవడం తెలుగు జాతికి గర్వకారణమని సుప్రసిద్ధ కవి, రచయిత డా. బద్దిపూడి జయరావు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా జాషువా జయంతి ఉత్సవాలు నిర్వహించడం ఆయన సాహిత్య ప్రస్థానానికి దక్కిన గౌరవానికి నిదర్శనమన్నారు. జాషువా తన కవిత్వానికి కులం, మతం, వర్ణం, ప్రాంతం, వారసత్వం వంటి హద్దులు లేవని తన రచనల ద్వారా చాటిచెప్పారని తెలిపారు. సామాజిక వివక్ష, అంటరానితనం, అగ్రకుల ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా తన కలంతో నిర్భయంగా పోరాడిన మహాకవి జాషువా అని కొనియాడారు. శ్రమజీవుల అస్తిత్వం, సాంస్కృతిక విలువలు, శ్రమ సౌందర్యాన్ని తన కవిత్వంలో ఆవిష్కరించిన ప్రజాకవి జాషువా అని అన్నారు. శ్రమించే కార్మికుల కష్టాన్ని గుర్తించని సామాజిక వ్యవస్థను ప్రశ్నిస్తూ ఆయన రచించిన కవిత్వం నేటికీ సమాజాన్ని ఆలోచింపజేస్తోందన్నారు. గబ్బిలం వంటి రచనల ద్వారా సామాజిక వివక్షను ప్రశ్నించడంతో పాటు, 'ఫిరదౌసి', 'ముంతాజ్ మహల్' వంటి రచనలతో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని పేర్కొన్నారు. సమసమాజ నిర్మాణం, సాంఘిక గౌరవం, మానవ సమానత్వం కోసం పరితపించిన మానవతావాది జాషువా అని తెలిపారు. అలాగే ప్రజాకవి వేమనను సైతం జాషువా తన రచనల్లో సంస్కరణవాదిగా, సమాజం పట్ల బాధ్యత కలిగిన కవిగా ఆవిష్కరించారని డా. జయరావు వివరించారు. కవి ఒక సృష్టికర్త మాత్రమే కాకుండా ధైర్యవంతుడైన నిత్య పోరాట యోధుడని, ఆధిపత్య భావజాలాన్ని ఎదుర్కొంటూ తన ఆత్మవిశ్వాసాన్ని పద్యాల ద్వారా ప్రకటించిన కవి జాషువా అని అన్నారు.ఆధునిక తెలుగు కవులలో అగ్రగణ్యుడిగా నిలిచిన జాషువా తన కలంతో కోట్లాది మంది సాహితీ అభిమానుల హృదయాలను గెలుచుకున్నారని, తెలుగు సాహిత్య లోకానికి ఆయన జీవితం, రచనలు గొప్ప ఆదర్శమని డా. బద్దిపూడి జయరావు పేర్కొన్నారు.

# మండల వై ఎస్ ఆర్ సి పి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి టి డి పి కీలక నేత భోజన ఏర్పాట్లా?

**అవమానంగా భావించిన వై ఎస్ ఆర్ సి పి శ్రేణులు.**

**టి డి పి అగ్ర నాయకుడు ఏర్పాటు చేసిన భోజనం ముట్టని వై ఎస్ ఆర్ సి పి శ్రేణులు.**

**పార్టీ నాయకత్వం ఏకగ్రీవాలు కాదు ఎన్నికలకు వెళ్ళడం అంటే ఇదేనా?**

**జరుగుమల్లి, సెప్టెంబర్ 27,పెన్ పవర్**

ఎప్పుడు ఎవరు ఏ పార్టీ కొమ్ము కాస్తా రో, వారి సంపాదన ఒక పార్టీ లో సహాయ సహకారాలు మరొక పార్టీలో అన్న నిజం కొండపి నియోజకవర్గం జరుగుమల్లి వై ఎస్ ఆర్ సి మండల విస్తృత కార్యకర్తల సమావేశంలో చోటు చేసుకుంది. ఆదివారం షెడ్యూల్ ప్రకారం వై ఎస్ ఆర్ సి పి కొండపి నియోజకవర్గం నాయకులు జరుగుమల్లి మండల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర నాయకత్వం ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వాన్ని వెన్నుపోటు పార్టీ చర్యలను ఎండ గడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కు సన్నద్ధం అవుతుంటే కొండపి నియోజకవర్గం లో తెలుదేశం పార్టీ కీలక నేత సహాయ సహకారాల తో ముందుకు నడవడం పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. ఈ సమావేశాల కి భోజన ఏర్పాట్లు చేసిన టీడీపీ నాయకుడు మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ( సత్య) తండ్రి దామచర్ల పూర్ణ చంద్ర రావు మండల స్థాయి కీలక అనుచరుడిగా వై ఎస్ ఆర్ సి పి శ్రేణులు బహిరంగంగా చర్చించుకుంటూ భోజన ఏర్పాట్లను తప్పు పట్టారు. ప్రజల లో వై ఎస్ ఆర్ సి పి కి ఉన్న స్థానం తగ్గలేదని కేవలం ఆపార్టీ మాదే, ఈ పార్టీ మాదే అనే రకం అనే రాజకీయ అవకాశ వాదుల కారణంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో పబ్బం



గడుపుకునేందుకు పార్టీని ఫణంగా పెట్టడం సరికాదని రాష్ట్ర జిల్లా నియోజక వర్గ నాయకత్వం ప్రత్యేక దృష్టి పెట్టి క్రియాశీలక పాత్ర నిర్వహిస్తూ అహర్నిశలు పార్టీ మనుగడ విజయానికి కృషి చేసే నిజమైన పార్టీ నాయకత్వాన్ని ఏర్పాటు చేసి కార్యకర్తలకు ఆత్మ బలాన్ని నింపాలని జరుగుమల్లి మండల వై ఎస్ ఆర్ సి పి శ్రేణులు మోర పెట్టుకున్నాయి. ఇకనైనా వైయస్సార్సీపి అధినాయకత్వం స్పందిస్తుందో లేదో కాలమే నిర్ణయించాలి "!!!

## ఎక్సైజ్ పాలసీని పటిష్టంగా అమలు పరచాలి

**జిల్లా ఎక్సైజ్ అధికారిని ఆయేషా బేగం**



**పొదిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 27**

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ పాలసీని అధికారులు పటిష్టంగా అమలు పరచాలని జిల్లా ఎక్సైజ్ అధికారిని షేక్. ఆయేషా బేగం చెప్పారు. ఆదివారం నాడు ఆమె పొదిలి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ అధికారిని ఆయేషా బేగం అధికారులు, మద్యం షాపుల నిర్వాహకులతో సమావేశం జరిపారు. పొదిలి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఖాళీగా ఉన్న నాలుగు షాపుల భర్తీ కోసం ఆమె అధికారులతో చర్చించారు. ఆయా షాపుల భర్తీ కోసం అధికారులు గట్టిగా కృషి చేయాలని ఆమె ఆదేశించారు. సమావేశంలో పొదిలి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అరుణకుమారి, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో ఆర్యవైశ్య సంఘం ముందుండాలి

**– రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా గౌరవ అధ్యక్షురాలు శిద్దా లక్ష్మి పద్మావతి**



**ఒంగోలు టౌన్, పెన్ పవర్ సెప్టెంబర్ 27**

ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం సామాజిక సేవల్లో పాల్గొని అట్టడుగు పేదలకు సేవలందించినప్పుడే సమాజానికి ఉపయోగం.. సంఘానికి గుర్తింపు లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ మహిళా గౌరవ అధ్యక్షురాలు శిద్దా లక్ష్మి పద్మావతి పేర్కొన్నారు. ఆదివారం గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం వేడుకలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి లక్ష్మి పద్మావతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు, ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు టి.జి.వెంకటేష్, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య , ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయల అధ్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు, గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు చుండూరు ఉమా మహేశ్వరరావు తో పాటు నూతన కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య మహాసభ మహిళలు,రాష్ట్ర స్థాయి ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ముస్లిం ఆస్తులను పరిరక్షించాలి

**పొదిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 27**

పొదిలిలో ముస్లింలకు చెందిన ఆస్తులను పరిరక్షించేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని ముస్లిం మత పెద్దలు కోరారు. ఆదివారం నాడు స్థానిక పెద్ద మసీదులో ముస్లిం మత పెద్దలు సమావేశం జరిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పొదిలిలో ముస్లింలకు చెందిన ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నప్పటికీ అధికారులు గట్టి చర్యలు తీసుకోవడం లేదని ఆక్షేపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, వక్ఫ్ బోర్డు సంస్థ ముస్లింల ఆస్తులు పరిరక్షించేందుకు అవసరమైన గట్టి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పొదిలి ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, ముస్లిం నాయకులు ముల్లా కుద్దూస్, ముల్లా షరీఫ్, షేక్ జిలాని, ముల్లా మన్సూర్, ముల్లా జిందా బాషా తో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే దామచర్ల ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్

- ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే విజయ్ కుమార్, ఒడా ఛైర్మన్ రియాజ్, వేలాది గా పాల్గొన్న విద్యార్థులు, ప్రజలు

- చరిత్రలో నిలిచిపోయే లా 150 సంవత్సరాల వేడుకలు







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ సెప్టెంబర్ 27**

ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు నేతృత్వంలో ఆదివారం హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఒంగోలు నగర్ చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో వేలాది మంది విద్యార్థులు, నగర ప్రజలు 150 సంవత్సరాల ఒంగోలు నగర పాలక సంస్థ జెండాను చేతపట్టి మంగమూరు డొంక జంక్షన్ నుండి లాయర్ పేట సాయిబాబా గుడి మీదుగా కోర్టు సెంటర్ శివాలయం సెంటర్ చర్చి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. చర్చి సెంటర్లో ర్యాలీ ముగిసిన తరువాత విద్యార్థులు ప్రజలను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ప్రజల స్పందన అనూహ్యంగా ఉందని ఏ కార్యక్రమాన్ని పిలుపునిచ్చిన ఘనవిజయాన్ని చేకూర్చడంలో నగర ప్రజలు విద్యార్థులు ప్రముఖులు తమ వంతు పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. మన ఊరు.. మన జ్ఞాపకం.. మన సంబరంలో భాగంగా వారసత్వ నడకలో పాల్గొని స్ఫూర్తినిచ్చిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. 30 వ తేదీ జరిగే వేడుకల్లో వేలాది మంది పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా 150 ఒంగోలు గిత్తలతో ఒంగోలులో ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. హెరిటేజ్ వాక్ లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్, పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి, ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ తుమ్మల వెంకట కృష్ణయ్య, మాజీ మేయర్ గంగాడ సుజాత, ఏఎంసీ ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు, ఒంగోలు నగర టిడిపి అధ్యక్షులు బండారు మదన్, నగర ప్రముఖులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. శ్రీ హర్షిని విద్యాసంస్థల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్ విద్యార్థులకు, ప్రజలకు మంచినీళ్ల బాటిల్ ను అందజేశారు.

## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావును కలిసిన బిసి నేతలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ సెప్టెంబర్ 27**

కోవిలంపాడు గ్రామానికి చెందిన బిసి (యాదవ )సామాజిక వర్గానికి చెందిన పలువురు ఆదివారం శీలంవారిపల్లి గ్రామంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే ,విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు కి బొకే అందజేసి శాలువా తో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలికా వెంకటనారాయణ,మాజీ ఎంపీటీసీ మునగల నారాయణ రెడ్డి,దాసరి నారాయణ స్వామి, ఎలికా నాగేశ్వ రరావు, అంగిరేకుల చిన్న మస్తాన్, కూరాకుల అంకయ్య, అంగిరేకుల రసులయ్య, కాకు నాగేశ్వ రరావు, మీసాల మస్తాన్,చెనికల మస్తాన్,అంగిరేకుల నాగూర్,షేక్ అహ్మద్ ,అంగిరేకుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో ఉండి దోపిడీకి పాల్పడిన కేసులో క్లూస్ టీమ్ రంగంలోకి

### సీసీ కెమెరాల ఫుటేజీ తీస్తున్న పోలీస్ బృందాలు

### దొంగలను గుర్తిచే పనిలో పోలీస్



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 27**

గిద్దలూరు పట్టణంలో చిన్నమజీద్ రోడ్డులోఇరువురు దొంగలు వృద్ధమహిళకు మత్తు మందు కలిపి న కూల్డ్రింక్స్ త్రాపి వృద్ధ మహిళ చానిఎఘితీ కోల్పోగా అమెచేతికి ఉన్న నాలుగు బంగారు గాజులు వాలుచుకొని దోచుకుని వెళ్లిన సంఘటన శనివారం పట్టపగలు జరిగిన సంఘటనలో కేసు నమోదుచేసిన పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆదివారం నాడు మార్కాపురం క్లూస్ టీమ్ రంగంలోకి దిగి దొంగల ఫింగర్. ప్రింట్ల ను సేకరిస్తున్నారు. కాకుండా వివిధ సి సి కెమెరాల నుండి సీసీ పుట్టెజి సేకరిస్తున్నారు. వృద్ధ మహిళ స్పృహలోకి రావటంతో ఆమె వాంగ్మూలం ను నమోదుచేశారు. దొంగల ఆచూకీ కనిపెట్టేందుకు పోలీసులు శతవిధాల పోరాడుతున్నారు .వృద్ధ మహిళ ఇంటిలో పై అంతస్తులో అద్దెకు ఉంటూ శనివారం నాడు వృద్ధ మహిళకు చీర పెట్టాలని మెడపైకి తీసుకెళ్లి మత్తుమందు త్రాపి దోపిడీ చేయటాన్ని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రయివేటు వైద్యశాలోకూడా గుర్తు తెలీని దొంగలు శుక్రవారం రాత్రి ఒపి కౌన్టర్ ల్లో లక్షా యాభై వేలు దోచుకెళ్లారు. దీనిపై దర్యాప్తు కొనసాగుతుంది. వైద్యశాలలో సీసీ టీవీ ఫుటేజిని సేకరిస్తున్నారు.

## భైరవకోన త్రిముఖ దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు

**సి.ఎస్.పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 27**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మండలం లోని భైరవకోనలో కొలువై ఉన్న శ్రీ త్రిముఖ దుర్గమ్మ దేవిని అఖిల భారత నిత్య అన్నదాన కరివేన సత్రం సహాయ కార్యదర్శి కాళంరాజు రామకృష్ణ, జాతీయ బ్రాహ్మణ యువజన కార్యదర్శి సంగరాజు సాయి మనోజ్ ఆదివారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి,భైరవకోన క్షేత్రం ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైనదని, ఇక్కడ అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులతో క్షేత్ర విశిష్టత, ఆలయ అభివృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామచంద్రుని



ఆదినారాయణ వాలిచర్ల మధుసూదన్ రావు,, సర్రాజు సాయినాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరులో వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున ప్రజలు

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 27**

గిద్దలూరులో ఒక విశ్రాంత వార్డెన్ చేతి ఉంగరాలు దోచుకెళ్లిన నాటి నుంచి శనివారం వృద్ధ మహిళకు మత్తు ద్రావణం త్రాపి గాజులు దోచుకున్న సంఘటన వరకు పట్టణం లో , పరిసర గ్రామాల్లో పలు దొంగ తనాలు జారిగాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇంటికి తాళం వేసి బయటికి వెళ్లాలన్నా ఎప్పుడు ఏమిజరుగుతుందోయని భయ కంపితులు అవుతున్నారు. గిద్దలూరు లో ఈదుస్థితి నెలకొంది. ఇక్కడి నిఘా వ్యవస్థ విఫలమైందని చెప్పాల్సిందే. గత వారం క్రితం గిద్దలూరు సమీపంలోని కృష్ణం శెట్టి పల్లిలో ఒకే



రాత్రి 5 ఇండ్లలో దొంగలు పడి భారీగా దోచుకెళ్లారు. అంతకు ముందు పోస్టాఫీసు కు స్కూటి పై వెళుతున్న విశ్రాంతి వార్డెన్ ఎస్ కొండయ్యాను సార్ అని పిలిచి బండిని ఆపి తాము పోలీస్ నిఘావిభాగమని చెప్పి బంగారు ఉంగరాలు భద్రపర్చుకోమని చెప్పి బాహాటంగా పెట్టుకోవద్దని పోలీసులమని చెప్పిన వ్యక్తులు ఒకపేపర్ తీసి చేతికున్నఉంగరాలను తీయించి స్కూటీ డిక్కీలో పెట్టామని చెప్పి పేపర్ లో పొట్లం కట్టిన ఉంగారాలను డిక్కీలో పెట్టినట్లు మెస్మరింగ్ చేసి ఒక రాయిని డిక్కీలో వేసి ఉంగరాలతో ఉడాయించారు . తరువాత విషయం గమనించిన వార్డెన్ లబోదిబొమ్మాన్నాడు . పోలీసులకు పిర్యాదు చేశారు . మరో రెండు రోజులకే కృష్ణం శెట్టి పల్లిలో ఒకే రాత్రి ఐదు గృహాల్లో చోరీకి పాల్పడ్డారు ఇది ఇలాఉండగా మార్కెట్ యార్డు సమీపంలో విశ్రాంత ఆర్మీ ఉద్యోగి ఇంట్లో దొంగలు పది దోచుకెళ్లారు. కుమ్మరి అమం కట్ట సమీపంలో టీ స్టాల్ లో దొంగలు పడి భారీగానే దోచుకెళ్లారు. ఇది ఇలాఉండగా శనివారం పట్టపగలు ఇంట్లో అద్దెకున్న వ్యక్తే ఇంటి యజమాని తాంబూలం ఇచ్చి చీర పెట్టనే నెపంతో ఇంటి పై అంతస్తులోకి తీసుకెళ్లి ముందుగా మత్తు కలిపిన కూల్ డ్రింక్ ఇచ్చి త్రాగమాన్నారు ఇంటి యజమాని డ్రింక్ త్రాగగానే స్పృహ కోల్పోయి పడిపోయింది , ఇదే అదునుగా అద్దెకున్న వ్యక్తి అతనితో ఉన్న ఒక మహిళ కలసి ఇంటి యజమాని చేతికున్న 4 బంగారు గాజులను దోచుకుని యజమానిని ఇంట్లో పెట్టి తాళం వేసి పరారీ అయ్యారు. ఇలా ఓకేనేలలో రోజుల వ్యవధిలో నే వరుస దొంగతనాలు జరగటం తో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఎదో ఒక దొంగల ముఠా ఇలా రకరకాల రూపాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారనే ప్రజలు భావిస్తున్నారు .కాకుండా శుక్రవారం రాత్రి స్థానిక ఓ ప్రయివేటు వైద్య శాలలో గుర్తు తెలీని దొంగలు ఓ పి కౌన్టర్ లో ఉన్న లక్షా యాభై వేల రూపాయలు దోచుకెళ్లారు. వరుస దొంగతనాలు వరుసగా జగుతుండటం తో నిఘా వర్గాలు ఏమి చేస్తున్నాయని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. పోలీసులు ఇప్పటికైనా దొంగల ముఠాను పట్టుకొని చోరీలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పొదిలిలో అబ్దుల్ హసీం మృతదేహాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే ఉడుముల, సి ఐ రాజేష్





**పొదిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 27**

గుంటూరు జిల్లాలో పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న షేక్ బిలాలుద్దీన్ తండ్రి అబ్దుల్ హసీం అనారోగ్య కారణంగా మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డి, పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రాజేష్ తదితరులు ఆదివారం నాడు స్థానిక ఆయన నివాస గృహానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే పోలీస్ సిఐ బిలాలుద్దీన్తో మాట్లాడే పరామర్శించారు.

## పొదిలిలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గ్రంథాలయం



**పొదిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 27**

పొదిలిలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా గ్రంథాలయ ఏర్పాటు జరిగింది. ఆ సంస్థ పొదిలి శాఖ ఏర్పాటు జరిగినప్పటినుండి సమాజ సేవా కార్యక్రమాలను నిర్వర్తిస్తూ, ప్రజల మన్ననలను పొందడం జరిగింది. వారి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నాడు పొదిలిలో ఉచితంగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. గ్రంథాలయాన్ని మానవతా సేవా సంస్థ ఛైర్మన్ కాటూరి వెంకట నారాయణ బాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పుస్తకాల ధాత నాసర్, మానవతా సంస్థ జిల్లా మాజీ అధ్యక్షులు కే ఎల్లమందరెడ్డి, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, అధ్యక్షులు సోమిశెట్టి చిరంజీవి, కార్యదర్శి సిహెచ్ వెంకటకృష్ణ, కోశాధికారి బండి అశోక్, ఉపాధ్యక్షులు ఉమా సుమంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## జిల్లా జూనియర్ కబడ్డీ జట్ల ఎంపికలు పూర్తి



**మార్కాపురం, పెన్ పవర్ సెప్టెంబర్ 27**

జిల్లా బాల, బాలికల జూనియర్ కబడ్డీ జట్ల ఎంపికలు శనివారం ఘనంగా ముగిశాయి. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన మార్కాపురం జిల్లా కబడ్డీ అసోసియేషన్ (అడహక్) ఆధ్వర్యంలో ఈ ఎంపికలు నిర్వహించారు. అసోసియేషన్ సెక్రటరీ (అడహక్) పి. దామోదర రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జూనియర్ విభాగంలో 20 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు కలిగిన, 04-11-2006 తర్వాత పుట్టిన బాలురు, 29-11-2006 తర్వాత పుట్టిన బాలికలను నిబంధనల ప్రకారం ఎంపిక చేశారు.ఎంపికలకు హాజరైన క్రీడాకారులకు భోజన, త్రాగునీటి వసతులతో పాటు అన్ని ఏర్పాట్లు చేశారు.ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ 16, 17, 18 తేదీల్లో మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా జరగనున్న 52వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాల బాలికల కబడ్డీ పోటీలలో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు జవ్వాజి రామాంజుల రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు కె. ఓబులేసు, జాహ్నవి ప్రియ, రోహిణి, బసవయ్య, నరసింహారావు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## రామాపురం పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### కూటమి శ్రేణులకు బొబ్బూరి రమేష్ పిలుపు

**సి.ఎస్.పురం, పెన్ పవర్ సెప్టెంబరు 27**

వరికుంటపాడు మండలం రామాపురం గ్రామంలో నిర్వహించనున్న పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ పిలుపునిచ్చారు. కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం సి.ఎస్.పురం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన కూటమి నాయకులతో కార్యక్రమాల వివరాలను వివరిస్తూ విజయవంతం చేపట్టాల్సిన కార్యచరణ పై చర్చించారు ఈ సందర్భంగా బొబ్బూరి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా వరికుంటపాడు మండలం రామాపురం గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ విచ్చేయనున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల పర్యటనను దృష్టిలో ఉంచుకుని



ఎన్డీఏ కూటమి నాయకులు ముందస్తు సమన్వయంతో ఏర్పాట్లలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చే నాయకులకు కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లను సమీక్షించాలన్నారు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, లాయర్ శ్రీను, తోడేటి గోపి, దాసరి మల్లికార్జున, కోనంగి వెంకట కొండయ్య , కూటగుళ్ల మహబూబ్ బాషా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాదినేని లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, చావా చంద్రశేఖర్, టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## చకుముకి ప్రతిభ పరీక్షలో జిల్లా స్థాయిలో సత్తా చాటిన సూర్య విద్యా నికేతన్ విద్యార్థులు

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 27**

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి చకుముకి ప్రతిభా పరీక్షలో గిద్దలూరు మున్సిపాలిటీ లోని సూర్య విద్యా నికేతన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్ష కు ఎన్నికయ్యారు.జిల్లా స్థాయిలో మొత్తం 11 పాఠశాలలు పాల్గొనగా అందులో సూర్య విద్యా నికేతన్ విద్యార్థులు మొత్తం 50 మార్కులకు గాను 43 మార్కులు సాధించి జిల్లా మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు.అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యారులను పాఠశాల కరెస్పాండెంట్ డి.బ్రాహ్మనంద రెడ్డి ,డైరెక్టర్ డి.పద్మావతి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి స్వరూప రెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు.



## పొదిలిలో ముస్లిం ఆస్తులను పరిరక్షించాలి

**పొదిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 27**

పొదిలిలో ముస్లిం ఆస్తులను పరిరక్షించేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని ముస్లిం మత పెద్దలు కోరారు. ఆదివారం నాడు పొదిలిలో ముస్లిం పెద్దలు సమావేశం జరిపారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ పొదిలి ప్రాంతంలో ముస్లింలకు చెందిన ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆక్షేపించారు. ముస్లిం ఆస్తులను పరిరక్షించేందుకు బోర్డు సంస్థ గట్టి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పొదిలి ఏఎంసీ ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, ముస్లిం నాయకులు ముల్లా కుద్దూస్, ముల్లా షరీఫ్, షేక్ రసూల్ మహమ్మద్, షేక్ జిలాని, ప్రముఖ న్యాయవాది ఎస్ఎం భాష, ముల్లా జిలాని, ఎం ఖాదర్ భాష, ఎస్ షాహిద్, ముల్లా బాజీ, ముల్లా జిందా బాషా, ఎం మన్సూర్, ముల్లా ఖయ్యూం, ముల్లా పప్పు జిలాని, షేక్ యాసిన్, ముల్లా హాసన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేస్తే దిద్దాలి.. టీసీలిచ్చి పంపిస్తారా?

- 8 మంది విద్యార్థులపై ఏకపక్ష వేటు..
- గిరిజన విద్యార్థి సంఘం మండిపాటు!




**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,సెప్టెంబర్ 27:** పెదబయలు మండలం సీతగుంట గిరిజన సంక్షేమ ఇంగ్లీష్ మీడియం బాలుర పాఠశాలలో ఎనిమిది మంది విద్యార్థులకు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా టీసీలు జారీ చేసి పాఠశాల నుంచి తొలగించడాన్ని గిరిజన విద్యార్థి సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సంఘం అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిదే మాధవరావు, బాబుజ్జి ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ లోపం లేదా ఇతర సమస్యలు ఉంటే ముందుగా వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, తల్లిదండ్రులను పిలిపించి పరిస్థితిని వివరించాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉందని వారు పేర్కొన్నారు. మానసిక నిపుణులతో అవగాహన కల్పించి, ఉపాధ్యాయులు--తల్లిదండ్రులు సమన్వయంతో విద్యార్థుల్లో మార్పు తీసుకురావాల్సి ఉండగా, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా టీసీలు ఇచ్చి పంపించడం సరికాదని అన్నారు. సీతగుంట ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఎనిమిది మంది విద్యార్థులకు టీసీలు జారీ చేసిన వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి తగిన కౌన్సిలింగ్ అందించి, తిరిగి పాఠశాలలో చేర్చుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. గిరిజన విద్యార్థుల విద్యా హక్కులను పరిరక్షించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే బాధితులకు న్యాయం జరిగే వరకు ఆందోళనలు చేపడతామని సంఘం నాయకులు హెచ్చరించారు.

# ఎంపీటీసీ జోరంగి సరస్వతికి ఘన సన్మానం

- ఐదేళ్ల ప్రజాసేవకు గ్రామస్తులు, సంఘ పెద్దల అభినందనలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,సెప్టెంబర్ 27:** మండలంలోని వంచుల పంచాయతీ ఎంపీటీసీగా ఐదేళ్ల పాటు ప్రజలకు సేవలందించిన జోరంగి సరస్వతి పదవీకాలం ముగిసిన సందర్భంగా ఆదివారం సిరిబాల గ్రామంలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, పెద్దలు, సంఘ పెద్దలు కలిసి ఆమెను ఘనంగా సత్కరించి, ఐదేళ్ల పాటు విజయవంతంగా ప్రజాప్రతినిధిగా సేవలు అందించినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జోరంగి సరస్వతి మాట్లాడుతూ తనను ఎంపీటీసీగా గెలిపించి ఆదరించిన వంచుల పంచాయతీ ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనను అభిమానించిన సంఘస్తులు, గ్రామస్తులు, పాస్టర్‌తో పాటు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. పదవి ముగిసినప్పటికీ రాబోయే రోజుల్లో ప్రజాసేవను కొనసాగిస్తూ ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ రెవ. వి. తిమోతి, గ్రామ పెద్దలు రీమల యోదా, కోటిబాబు, ముర్ల సత్యనారాయణ, జయలక్ష్మి, తుచ్చ బంగారయ్య, చల్లంగి శ్రీధర్,సుహాసిని, సుదర్శన్, బత్తుల బంగారాజు తదితరులు పాల్గొని జోరంగి సరస్వతిని ఘనంగా సన్మానించారు.

# బొండా జగన్ కు సామాజిక వర్గాల వెన్నుదన్ను

- 99 వ వార్డు జగన్ కు కేటాయించాలని ఎమ్మెల్యే పల్లాకు వినతి



**కూర్మన్నపాలెం:పెన్ పవర్, సెప్టెంబర్27:** రానున్న గ్రేటర్ ఎన్నికల్లో 99 వ వార్డు నుంచి మాజీ కార్పొరేటర్ బొండా జగన్నాథం కే అవకాశం కల్పించాలని వార్డుకి చెందిన అనేక సామాజిక వర్గాల నేతలు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును కోరారు. ఈ మేరకు జగన్ ఆధ్వర్యంలో ఆయా సామాజిక వర్గాల ప్రతినిధులు వడ్లపూడి నుంచి ర్యాలీగా బయలుదేరి పాత గాజువాక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లాను కలిశారు. టీడీపీ అంటే ఎనలేని అభిమానం,గౌరవశీ కలిగిన జగన్ కు మరోసారి పార్టీ టికెట్ కేటాయించాలని కోరారు. ఇదేళ్ల పదవీ కాలంలో ఎనలేని అభివృద్ధి చేసారని,అందులోనూ కూటమి అధికారంలోకి వచ్చాక శాసన సభ్యుడు పల్లా శ్రీనివాసరావు ప్రోత్సాహశీతో వార్డులో ప్రధానగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నాలుగు ఎకరాల యాభై సెంట్లు లో ప్రధాన గెడ్డ, వడ్లపూడి నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు ఇరువైపులా ఫుట్ పాత్ మరియు బి.టి రోడ్డు, స్మశానంను ఒక పార్క్ లాగా అభివృద్ధి మరియు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. వార్డుని అభివృద్ధి చేయాలన్న,అక్కడి సామాజిక వర్గాలకు అన్ని విధాలా న్యాయం జరగాలన్నా అది జగన్ తోనే సాధ్యమని ఆయన వెంట అంతా సమిష్టిగా ఉంటూ పార్టీ బలోపేతానికి ఎన్నికల్లో విజయానికి పూర్తిగా సహకారాన్ని అందిస్తామని తెలిపారు. వినతిని పరిశీలించి 99 వ వార్డు నుంచి పోటీ చేసేశీదుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, ప్రగడ దానయ్య, కాండ్రేగుల శ్రీనివాసనాయుడు , పావాడ వెంకటరమణమూర్తి, పి. పెంటయ్య, వడ్లపూడి గ్రామ పెద్దలు కన్నం రెడ్డి తాత నాయుడు, మింది గోవింద ద్రోణాద్రి అప్పలనాడు, వై భాస్కర్ రావు , గెద్దాడ రాంబాబు,బొండా పైడిరాజు మైసర్ల సత్యనారాయణ, ఈర్ల దేముడు ,దుగ్గపు రాజేంద్రప్రసాద్,పోతల కృష్ణ,బొడ్డా ప్రకాష్,శ్రీరామ్ మూర్తి, గండిమాన కనకరాజు, మైసర్ల సత్యనారాయణ, కోరుకొండ చంటి, కాదా సూరిబాబు ,దాలయ్య,శ్రీనివాసరావు, రుక్మిణి,వర్రె అప్పారావు ,కర్రి నాగరాజు,జాన్ రమేష్,సారిపల్లి అరుణ్ కిరణ్ ,కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, తుట్టా పైడిరాజు,వై. నాగేశ్వరరావు,సన్యాసిరావు, ఆదినారాయణ, సుందర్ సునీల్, నీటికాయల సన్యాసిరావు, సూర్యనారాయణ,మింది రాజు, మింది పేరయ్య,పోలరాజు, రాంబాబు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# తారు రోడ్డు లేదు.. పాఠశాలకు భవనం లేదు.. పులిగొంది గ్రామస్తుల ఆవేదన.





**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 27.** అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం,గత్తంపాకల నుంచి పులిగొంది గ్రామం వరకు సుమారు రెండున్నర కిలోమీటర్ల రహదారి అధ్వానంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రహదారి మంజూరైనట్లు శిలాఫలకం ఏర్పాటు చేసి మట్టి పోశారని, అయితే ఇప్పటివరకు పనులు పూర్తికాలేదని గ్రామస్తులు తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారిపై వేసిన మట్టి కొట్టుకుపోయి గుంతలు, రాళ్లు ఏర్పడ్డాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయపడుతున్నారని, అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ కూడా గ్రామానికి చేరుకోలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. గత్తంపాకలు, లక్కవరం, నిమ్మలపాలెం, పొలంబంధ, రామపాలెం, నడుంపాలెం తదితర గ్రామాల ప్రజలు ఈ రహదారిపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. మరోవైపు పులిగొంది గ్రామంలో నాడు-నేడు పథకంలో చేపట్టిన పాఠశాల భవన నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయిందని గ్రామస్తులు చెబుతున్నారు. దాతల సహాయంతో ఏర్పాటు చేసిన రేకుల షెడ్డులో విద్యాబోధన కొనసాగిస్తుండగా, భారీ వర్షాలు, గాలులకు రేకులు ఎగిరిపోయాయని తెలిపారు. దీంతో విద్యార్థులకు ఇప్పుడు ఎక్కడ బోధన నిర్వహించాలంటూ స్కూల్ చైర్మన్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అంగన్‌వాడీ భవనం, కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు కూడా లేవని కొర్ర సన్యాసిరావు, కొర్ర లక్ష్మయ్య, కొర్ర బుజ్జయ్య, కొర్ర రంగారావు, గెమ్మెల లింగయ్య తెలిపారు. గత్తంపాకల నుంచి పులిగొంది వరకు తారు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# నాతవరంలో 29న ఘనంగా నల్లగొండమ్మ తల్లి జాతర....



- భారీగా తరలిరానున్న భక్తులు....
- డప్పులు,కోలాటాలు,సాంస్కృతిక కార్యక్రమాలతో జాతర సందడి....
- ఆలయ ధర్మకర్త పోలిరెడ్డి రాజు....
- నిర్వహకులు,గ్రామ పెద్ద పైల పోతురాజు....
- పెరుమాళ్ళ శ్రీనివాస్....

**నాతవరం,పెన్ పవర్ (సెప్టెంబర్ 27)** మండల కేంద్రమైన నాతవరంలో శ్రీశ్రీశ్రీ నల్లగొండమ్మ తల్లి జాతరను ఈ నెల 29న అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ జాతరకు నాతవరం మండలంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పోలిరెడ్డి చినరాజు,ఆలయ కమిటీ నిర్వాహకులు పైల పోతురాజు, పెరుమళ్ళ శ్రీను,రెడ్డి వరహాలు బాబు తదితరులు మాట్లాడుతూ.. నల్లగొండమ్మ తల్లి జాతరను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, మొక్కుబడులు నిర్వహించడంతో పాటు భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేలా కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. జాతరను పురస్కరించుకుని డప్పులు, కోలాటాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. దీంతో నాతవరం పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొననుందని తెలిపారు. అమ్మవారి జాతరను విజయవంతం చేసేందుకు భక్తులు, గ్రామ పెద్దలు, యువత,ఆలయ కమిటీ సభ్యులు సహకరించాలని నిర్వాహకులు కోరారు. జాతర రోజున పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీశ్రీశ్రీ నల్లగొండమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శెట్టి లచ్చబాబు, యాళ్ల అర్జ, బట్టల షాపు రాజు, చింతకాయల రాజు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ పోలీస్ మైత్రి లైబ్రరీ ప్రారంభం



- గ్రామీణ యువతకు పోటీ పరీక్షల ఉచిత శిక్షణ
- డిజిటల్ క్లాస్‌రూమ్,స్టడీ మెటీరియల్, గ్రౌండ్ ప్రాక్టీస్ అందుబాటులో......
- నర్సీపట్నం డిఎస్పీ పి.శ్రీనివాసరావు....

**నాతవరం,పెన్ పవర్ (సెప్టెంబర్ 27):** పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే గ్రామీణ, గిరిజన ప్రాంతాల యువతకు అండగా నాతవరం పోలీసులు ముందడుగు వేశారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ సూచనల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా నాతవరం పాత పోలీస్ స్టేషన్‌ను 'డిజిటల్ పోలీస్ మైత్రి లైబ్రరీ'గా అభివృద్ధి చేసి ఆదివారం నర్సీపట్నం డీఎస్పీ పి. శ్రీనివాసరావు ప్రారంభించారు. గ్రూప్-2, ఎస్ఐ, కానిస్టేబుల్ తదితర పోటీ పరీక్షలకు ఆన్‌లైన్ కోర్సులతో పాటు రెండు ల్యాప్‌టాప్‌లు, రెండు కంప్యూటర్ సిస్టమ్స్, స్పీకర్లతో డిజిటల్ క్లాస్‌రూమ్ ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నుంచి తెప్పించిన స్టడీ మెటీరియల్‌ను అభ్యర్థులకు అందుబాటులో ఉంచారు. సరుగుడు,సుందరకోట తదితర మారుమూల ప్రాంతాల యువతతో పాటు నాతవరం పరిసర ప్రాంతాల అభ్యర్థులకు ఉచితంగా డిజిటల్ విద్య, స్టడీ మెటీరియల్, క్లాస్‌రూమ్ శిక్షణ, ఫారెస్ట్ గ్రౌండ్‌లో గ్రౌండ్ ప్రాక్టీస్ అందించనున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రిలిమినరీ పరీక్ష వరకు శిక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ కష్టపడి, పట్టుదలతో చదివితే మారుమూల ప్రాంతాల యువత కూడా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. యువత చెడు మార్గాలకు దూరంగా ఉండి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు పోలీస్ శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. గ్రూప్-1కు ఎంపికైన ఎక్సైజ్ సీఐ శ్రీ మోహన్‌రావు సుమారు మూడు గంటల పాటు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులు అభ్యర్థులకు ప్రేరణాత్మక సూచనలు అందించారు. చెరుకూరి వెంకట రమేష్ కుమార్, డి. గోపీనాథ్ రెండు కంప్యూటర్ సిస్టమ్స్‌ను లైబ్రరీకి వితరణ చేశారు. యువతకు మైత్రి పోలీస్ టీ-షర్ట్స్‌ను అందజేశారు.

# పెద్దగొందిపల్లిలో దయనీయ పరిస్థితి.. రోడ్డు లేక గిరిజనుల అవస్థలు!

### వర్షాలకు కొట్టుకుపోయిన శ్రమదాన రహదారి.. అత్యవసర వేళల్లో తప్పని తిప్పలు

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,సెప్టెంబర్ 27:** అభివృద్ధి ఎన్ని అడుగులు ముందుకు సాగుతున్నా మారుమూల గిరిజన గ్రామాలకు కనీస రహదారి సౌకర్యం అందని పరిస్థితి కొనసాగుతోంది. గూడెంకొత్తవీధి పంచాయతీ పరిధిలోని పెద్దగొందిపల్లి గ్రామస్తులు ఏళ్లుగా రహదారి కోసం ఎదురుచూస్తున్నారు. అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం లేకపోవడంతో గ్రామస్తులే శ్రమదానం చేసి మట్టి రహదారిని ఏర్పాటు చేసుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆ దారి వరద ఉధృతికి కొట్టుకుపోవడంతో ప్రస్తుతం రాకపోకలు మరింత కష్టంగా మారాయి. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు పొందేందుకు కూడా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మచ్చల పెద్దబ్బి, కొడబాల పెద్దబ్బి, సలిమితి బాలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆసుపత్రికి తరలించేందుకు 108 అంబులెన్స్ కూడా గ్రామానికి చేరుకోలేని పరిస్థితి ఉందని తెలిపారు. పెద్దగొందిపల్లికి శాశ్వత రహదారి నిర్మించి తమ ఇబ్బందులకు ముగింపు పలకాలని పాతూరు సన్యాసమ్మ, దేశగిరి సుభద్ర, సలిమితి రేణుక తదితర గ్రామస్తులు కోరారు. ఐటీడీఏ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.



# జీవీఎంసీ 87వ వార్డులకు కార్పొరేటర్ ఎన్నికలకు పోటీకి సిద్ధం - చట్టి గోపి



**గాజువాక:పెన్ పవర్, సెప్టెంబర్27:** జీవీఎంసీ 87వ వార్డులకు కార్పొరేటర్‌గా తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసేందుకు తనకు టికెట్ కేటాయించాలని ప్రస్తుత కొత్త 87వ వార్డు, పాత 70వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చట్టి గోపి గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి వార్డు ప్రజా సమస్యలపై పనిచేస్తూ, స్థానిక ప్రజలను చైతన్య పరుస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని ఆయన తెలిపారు. ప్రతిపక్షంలో ప్రజల తరఫున పలు కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేశానన్నారు .కార్పొరేటర్ టికెట్ తనకు కేటాయిస్తే ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి చూపిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అవకాశం కల్పిస్తే వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతానని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కార్యవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# జి వి యం సి స్థానిక సంస్థల ఎన్నికలలో బి సి లకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి - తమిరె శివప్రసాద్



**గాజువాక :పెన్ పవర్ సెప్టెంబర్ 27 :** పారిశ్రామిక ప్రాంతం గాజువాక యస్ బి టీ హోటల్ లో ఏర్పాటుచేసిన విలేఖరుల ఆత్మీయ సమావేశంలో గాజువాక నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షుడు తమిరె శివప్రసాద రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు అధిక ప్రాధాన్యమిచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ 34శాతం బీసీలకు ప్రాధాన్యత కల్పిస్తూ ముందుకు సాగుతున్నటువంటి పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీయే అన్నారు. పార్టీ స్థాపించిన వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు బీసీలకు అధిక ప్రాధాన్యతనిచ్చి బీసీలను చట్టసభల్లో కూర్చోపెట్టిన నాయకులు అని అన్నారు . జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 34శాతం రిజర్వేషన్లు అమలుపరిచి పార్టీకి ఉన్న బీసీలపై తనకు ఉన్న విధేయతను చాటుకున్నారు. గత 30 సంవత్సరాలుగా నేను తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పటికీ క్రియాశీలకంగా పది సంవత్సరాల నుంచి పార్టీలో వివిధ హోదాలలో పదవులు చేపట్టానని అన్నారు. గ్రేటర్ విశాఖలో ఉన్న 120 వార్డుల్లో నాకు ఎక్కడ అవకాశం ఇచ్చిన పార్టీకి విధేయత గా ఉంటూ నాకిచ్చిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వర్తిస్తానని తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ 65వ వార్డు ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, 65వ వార్డు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి దాట్ల శ్రీనివాసరాజు, గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి దేవి, ఏపీఎస్ సి బి యూనియన్ నాయకులు కె.వి తేజ భాస్కరరావు, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు బంగారు సురేష్ , రాయల లక్ష్మణరావు ,గుత్తికొండ గంగాధర్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# అమరావతి మీద ధర్మాన సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** అమరావతి రాజధాని విషయంలో వైసీపీలో ఇప్పటికీ అదే గందరగోళం చెలరేగుతోందా అన్న చర్చ నడుతోంది. ఇప్పటికి అయిదు నెలల క్రితం భారత పార్లమెంట్ లో అమరావతి రాజధానికి సంబంధించిన బిల్లుని ప్రవేశపెట్టారు. ఏపీకి ఏకైక రాజధాని అమరావతి మాత్రమే అని అక్కడ ఆమోదించి చట్టబద్ధత కల్పించారు. అయితే వైసీపీ మాత్రం అమరావతి విషయంలో ఇంకా తన ఆలోచనలు వేరే విధంగా ఉన్నాయని చెబుతోంది. ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు ధర్మాన ప్రసాదరావు ఒక టీవీ డిబేట్ లో అమరావతి మీద సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము అమరావతిని వ్యతిరేకించడం లేదు అంటూనే ఆయన కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు.

**కేంద్రీకృత విధానాలు :**
అమరావతి రాజధాని పేరుతో కేంద్రీకృత విధానాలకు మాత్రమే తమ పార్టీ వ్యతిరేకిస్తుందని ధర్మాన స్పష్టం చేశారు. ఒక పోరుడిగా వైసీపీ నాయకుడిగా తాను ఎప్పటికీ ఇదే మాటకు కట్టుబడి ఉంటాను అని ఆయన పేర్కొన్నారు. మొత్తం మూడు బడ్జెట్ లను ఇప్పటికి కూటమి ప్రభుత్వం ప్రవేశపెడితే ఆ సొమ్ము అంతా అమరావతికే పెట్టారని ఆయన ఆక్షేపించారు. అలాగే కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వం పూచీ కత్తుతో యాభై వేల కోట్ల రూపాయలను తెచ్చి ఖర్చు చేస్తున్నారు అని అన్నారు. ఇవన్నీ ప్రజలు తీర్చాల్సినవే అని ఆయన చెప్పారు. ప్రజలు కట్టే పన్నులతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమానంగా సంపద పంచాల్సిన అవసరం ఉందని ధర్మాన అన్నారు. రాజ్యాంగం ఇదే చెబుతోంది అని అన్నారు. అందుకే తమ పార్టీ ఈ కేంద్రీకృత విధానాలను పూర్తిగా వ్యతిరేకిస్తోంది అని ఆయన చెప్పారు.

**గొంతు కోస్తున్నారు :**
ఉత్తరాంధ్రాతో పాటు రాయలసీమ ప్రజల గొంతు కోస్తున్నారు అని ధర్మాన మండిపడ్డారు. ఎనభై ఏళ్లు గడచినా అనేక ఉత్తరాంధ్రా జిల్లాల నీటి ప్రాజెక్టులు పూర్తి కాకపోవడమేంటని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం విభజన ఏపీకి 23 కేంద్ర సంస్థలను ఇస్తే అందులో ఒక్కటి కూడా శ్రీకాకుళానికి ఎందుకు పెట్టలేదని ఆయన నిలదీశారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో అయిదేళ్ల పాలనలో తాము చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. మూలపేటలో నాలుగు వేల కోట్లతో పోర్టుల నిర్మాణం అన్నది వైసీపీ హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు. ఉద్దానంలో ప్రజలకు వేయి కోట్లు పెట్టి రక్షిత మంచి నీరు పథకం ద్వారా అందించామని చెప్పారు. అలాగే పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ తో పాటు గిరిజన ప్రాంతాలలో వర్శిటీతో పాటు ప్రతీ జిల్లాకు మెడికల్ కాలేజిని తీసుకుని వచ్చామని ధర్మాన వెల్లడించారు. భోగాపురం ఎయిర్ పోర్టు కూడా వైసీపీ హయాంలోనే జరిగింది అని ధర్మాన చెప్పారు. చంద్రబాబు గత రెండు దశాబ్దాలుగా ముఖ్యమంత్రిగా ఉన్నా ఉత్తరాంధ్రాకు ఏమి చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**మావిగన్ మీద :**
ఇక మావిగన్ విషయంలో కూడా వైసీపీ అధినేత అన్నది వేరు అని ధర్మాన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. మొత్తం సంపదను కేవలం కొందరికే పెట్టకుండా మరిన్ని జిల్లాలకు విస్తరించాలని జగన్ ప్రభుత్వానికి సూచించారు అని ఆయన అన్నారు. అంతే తప్ప వైసీపీ కేంద్రీకృత విధానాలకు కట్టుబడి ఉన్నట్లు కానే కాదని ఆయన అన్నారు. ఈ విషయంలో తమ పార్టీ పూర్తిగా అవగాహనతోనే ఉందని ధర్మాన చెప్పడం విశేషం.

**తెలంగాణా ఉద్యమం :**
సంపద అంతా ఒకే చోట పోగేయడం వల్లనే తెలంగాణా ఉద్యమం వచ్చింది అని ధర్మాన వివరించారు. ఈ ఉద్యమం 1969లో తొలిసారి వచ్చినా సక్సెస్ కాలేదని 2000 సంవత్సరంలో మాత్రం రాజకీయాలకు పార్టీలకు అతీతంగా మొత్తం ప్రజలు పాల్గొనడం వల్లనే విజయవంతం అయింది అన్నారు. తమ ప్రాంతానికే సంపద అంతా ఉండాలన్న మానవ సహజమైన స్వార్థం కూడా ఉద్యమానికి కారణం అన్నారు. రేపటి రోజున ఇదే తీరున అమరావతిలో కూడా ఉద్యమం రాదని గ్యారంటీ ఏముందని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు గత అనుభవాలను పక్కన పెట్టి మరీ అమరావతి పేరుతో కేంద్రీకృత విధానాలను అమలు చేస్తున్నారు అని అన్నారు. రాజధానికి మౌలిక సదుపాయాలు ఉండాలి అని అదే సమయంలో అన్ని ప్రాంతాలకు న్యాయం జరగాలని ఆయన అన్నారు. తాను వేర్పాటు వాద వ్యాఖ్యలు చేయడం లేదని ఆయన సమర్ధించుకుంటూనే చంద్రబాబు చర్యల వల్లనే రేపటి రోజున ఆ పరిస్థితి వస్తుందేమో అన్నదే ఆందోళన అని చెప్పుకొచ్చారు.

# ఆపరేషన్ వైసీపీ.. గట్టిగా కెలకుతున్న చిన్నశ్రీను

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ నుంచి టీడీపీలో చేరిన విజయనగరం జడ్పీ మాజీ చైర్మన్ చిన్న శ్రీను ఆపరేషన్ వైసీపీ స్టార్ట్ చేశారు. రెండు వారాల కిందట టీడీపీ తీర్థం పుచ్చుకున్న చిన్న శ్రీను ఇప్పుడు వైసీపీలో ఉన్న తన అనుచరులను టీడీపీలోకి తీసుకువచ్చే ప్రయత్నాలు వేగవంతం చేశారని చెబుతున్నారు. ఆదివారం మాజీ మంత్రి, తన మేనమామ బొత్స సత్యనారాయణ సొంత నియోజకవర్గమైన చీపురుపల్లిలో భారీ చేరికల కార్యక్రమం చేపట్టిన చిన్నశ్రీను గట్టి సవాల్ విసిరారని అంటున్నారు. పార్టీలో చేరిన కొత్తలో వైసీపీ నేతలు ఎవరితోనూ మాట్లాడని చిన్నశ్రీను అంతరంగం ఎవరికీ అర్థం కాలేదని, కానీ ఇప్పుడు వరుసగా చేరికలను ప్రోత్సహించేలా ఆయన కదలికలు ఉన్నాయని చెబుతున్నారు.తెలుగుదేశం పార్టీలో సొంత బలం పెంచుకోవడంతోపాటు వచ్చే స్థానిక ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచే విధంగా పార్టీకి ఉపయోగపడాలని జడ్పీ మాజీ చైర్మన్ చిన్న శ్రీను అడుగులు వేస్తున్నారని చెబుతున్నారు. ఇందులో భాగంగా తొలి విడతలో తన అనుచరులైన ఆరుగురు జడ్పీటీసీ సభ్యులను టీడీపీలోకి తెచ్చేందుకు చిన్నశ్రీను ప్లాన్ చేస్తున్నారని అంటున్నారు. ఈ ఆరుగురు ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేశారని, త్వరలో మరికొంత మంది కూడా రాజీనామాలు చేయడం ద్వారా భారీ ఎత్తున ఒకేసారి చేరికల సభ నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. జిల్లాలో మండలాల వారిగా సంప్రదింపులు జరుపుతున్నారని, అంతా ఒక కొలిక్కి వచ్చిన తర్వాత జిల్లాస్థాయిలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని భావిస్తున్నారని అంటున్నారు.



**సీఎంను రప్పిస్తారా?**
ఇక జిల్లాలో పెద్ద ఎత్తున చేరికల సభ నిర్వహించాలని భావిస్తున్న చిన్న శ్రీను ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించాలని అనుకుంటున్నారని సమాచారం. అయితే సీఎం చంద్రబాబు వరుస కార్యక్రమాలు ఉండటంతో ఆయన వచ్చే పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు. దీంతో యువనేత లోకేశ్ ఆధ్వర్యంలో చేరికల సభ నిర్వహించాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు 20 మండలాల నుంచి నాయకులు ఒకేసారి పసుపు కండువాలు కప్పుకునేలా ఈ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారని అంటున్నారు. దీనివల్ల తనను పార్టీలో చేర్చుకోవడం వల్ల కలిగే లాభమేంటి అన్నది టీడీపీ పెద్దలకు తెలియాలనేది చిన్నశ్రీను ప్లాన్ గా ఉందని చెబుతున్నారు.

**వైసీపీకి గట్టి దెబ్బ తప్పదా?**
ఇక చిన్నశ్రీను కదలికలు వైసీపీలో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్నాయని అంటున్నారు. ముఖ్యంగా మాజీ మంత్రి, తన మేనమామ బొత్స ఇలాకాను పునాదులతో సహా కదిలించేలా చిన్నశ్రీను ప్లాన్ చేస్తున్నారని జరుగుతున్న ప్రచారం ఉత్కంఠ రేపుతోంది. ప్రస్తుతం మెరకముడిదాం మండలంలో దాదాపు అన్ని పంచాయతీల నుంచి వైసీపీ నేతలను టీడీపీలోకి తీసుకురావాలని చిన్నశ్రీను వ్యూహరచన చేసినట్లు చెబుతున్నారు. బొత్సకు ఈ మండలంలో గట్టి పట్టు ఉండగా, చిన్నశ్రీను అక్కడే తన దృష్టి కేంద్రీకరించడంపై ఆసక్తి రేగుతోంది.గతంలో మెరకముడిదాం మండలం నుంచి జడ్పీటీసీగా చిన్న శ్రీను ఏకగ్రీవంగా ఎన్నిక అవడం కూడా ఆయనకు లాభిస్తోందని చెబుతున్నారు. మరోవైపు నియోజకవర్గంలోని మరో మూడు మండలాల్లో కూడా గుర్తింపు ఉన్న స్థానిక నేతలు చిన్నశ్రీనుతో టచ్ లో ఉన్నట్లు చెబుతున్నారు. అంతేకాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు నాయకులు చిన్నశ్రీను వెంట నడిచేందుకు సిద్ధమవుతున్నట్లు జరుగుతున్న ప్రచారం వైసీపీలో అంతర్గతంగా వాడివేడి చర్చకు దారితీస్తోంది. చిన్న శ్రీను పార్టీ మారిన కొత్తలో కేడర్ ఆయనతో వెళ్లకుండా వరుసగా సమావేశాలు నిర్వహించిన వైసీపీ నేతలు ఆ తర్వాత పట్టు విడిచినట్లు కనిపిస్తోందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో చిన్న శ్రీను వ్యూహాలకు పదును పెడుతున్నారని అంటున్నారు. మొత్తానికి వైసీపీని ఖాళీ చేయించాలనే లక్ష్యంతో చిన్న శ్రీను వేస్తున్న రాజకీయ ఎత్తుగడ జిల్లా రాజకీయాలను ఆసక్తికరంగా మార్చేసిందని అంటున్నారు.

# సన్ ఆఫ్ బొత్స...సొంత ఇలాకాలో మెరిసేనా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్ర నేతగా ఎదిగిన క్రమంలో ఆయన తరఫున జిల్లా రాజకీయాలను మొత్తం చూసి నమ్మిన బంటుగా ఉన్న వారు చిన్న శ్రీను. దగ్గర బంధుత్వం ఉన్నా కూడా దానికి మించి గురు శిష్య బంధమే ఈ ఇద్దరినీ నడిపించింది అని చెబుతారు. బొత్స వ్యూహాలు ఆయన చాతుర్యం, పట్టూ అన్నీ కూడా అచ్చంగా అభ్యసించి అందుకున్న వారుగా చిన్న శ్రీనుని చెబుతారు. బొత్స ఆలోచనలను అమలులో నూరు శాతం పక్కాగా నెరవేర్చిన క్రెడిట్ కూడా ఆయనదే అని అంటారు. అలాంటి చిన్న శ్రీను వైసీపీని వీడి టీడీపీలోకి చేరడం బొత్సకు నిజంగా భారీ షాక్ అని చెప్పాలి. చిన్న శ్రీను ఉన్నారన్న నిబ్బరంతో ఆయన అంతే స్థాయి నేతను మరొకరిని తయారు చేసుకోలేకపోయారు. దాంతో ఇపుడు ఆయన రాజకీయానికి అదే పెద్ద లోటుగా మారుతోంది అంటున్నారు.

**చీపురుపల్లిలోనూ :**
బొత్స కుటుంబానికి సొంత ఇలాకా చీపురుపల్లి నియోజకవర్గం. ఇక్కడ ఆయన అయిదు సార్లు పోటీ చేస్తే మూడు సార్లు గెలిచారు. గెలిచిన ప్రతీ సారీ మంత్రిగా ఉన్నారు. ఆయనకు అంతగా ఆదరించిన ఈ నియోజకవర్గం అంతటా బొత్స బంధువులు, సన్నిహితులు అతి పెద్ద అనుచరణ గణం కనిపిస్తారు. విభజన తరువాత బొత్స 2014లో
కాంగ్రెస్ తరపున పోటీ చేసి కూడా 40 వేల పై చిలుకు ఓట్లు సాధించారు అంటే అది ఆయన వ్యక్తిగత బలం అని కూడా చెబుతారు. అయితే ఇదే నియోజకవర్గం మొత్తం మీద పట్టు చిన్న శ్రీనుకు ఉంది. ఆయన బొత్స పరోక్షంలో పూర్తిగా చక్రం తిప్పేవారు. అలా బొత్స కంటే కూడా అందరితో సాన్నిహిత్యం ఆయనకే సొంతం. ఇపుడు ఆ గొలుసు బంధం తెగిపోయింది. గ్యాప్ అయితే పెరిగిపోయింది. అదే బొత్స వర్గీయులలో చింతగా మారింది.

**బొత్స తరపున ఆయన :**
ఈ నేపథ్యంలో బొత్స తరపున ఆయన కుమారుడు డాక్టర్ సందీప్ చీపురుపల్లిలో ఎక్కువగా పర్యటిస్తున్నారు. ఒక విధంగా ఆయనకు అనధికారికంగా ఈ నియోజకవర్గం బాధ్యతలు అప్పగించారు అని అంటున్నారు. నిజానికి 2029 ఎన్నికల్లో సందీప్ పోటీ చేస్తారు అన్నది చాలా కాలంగా ఉన్న ప్రచారం. ఎపుడైతే చిన్న శ్రీను వైసీపీని వీడి టీడీపీలో చేరారో బొత్స కూడా తన వ్యూహం మార్చారు. కుమారుడికి బదులుగా తానే బరిలోకి దిగుతాను అని స్పష్టం చేశారు. తాను ఉంటే కనుక రేపటి రోజున చిన్న శ్రీను పోటీ చేసినా తన వైపే మొత్తం అనుచరులు బంధు గణం నిలుస్తారు అన్నది కూడా ఆయన వ్యూహంగా ఉంది అని అంటున్నారు. ఇక బొత్స మరో మాట చెప్పారు, తాను ప్రజలతో పార్టీ జనాలతో మరింతగా సాన్నిహిత్యం నెరుపుతాను అని. అందుకే ఆయన తన కుమారుడు సందీప్ కే బాధ్యతలు అప్పగించారని అంటున్నారు.

**రాణించగలరా :**
ఇప్పటిదాకా ఈ బాధ్యతలను చిన్న శ్రీను చూశారు. ఇటీవలనే బొత్స కుమార్తె అనూష కూడా చీపురుపల్లి నియోజకవర్గంలో పట్టు సాధించే ప్రయత్నం చేస్తూండగానే ఆమెని భీమిలీ వైసీపీ ఇంచార్జిగా చేశారు. దాంతో ఇపుడు డాక్టర్ సందీప్ మొత్తం పార్టీ కార్యక్రమాలను చూడాల్సి ఉంటుందని అంటున్నారు. ఒక వైపు తండ్రి అండ ఉన్నా సలహా సూచనలు ఆయనవి అయినా కూడా రాజకీయాలు చేయడం
అంత ఆషామాషీ వ్యవహారం కాదని అంటున్నారు. పైగా అవతల వైపు చిన్న శ్రీను వ్యూహాలు ఎటూ పదును తేరి ఉంటాయని అంటున్నారు. ఏది ఏమైనా ఈ యువ నేతకు మొదట్లోనే కఠిన పరీక్ష సొంత ఇలాకాలోనే ఎదురవుతోంది అని అంటున్నారు. 2029 లో బొత్స పోటీకి తగిన సంపూర్ణమైన సానుకూల వాతావరణం ఉండేలా చూడాల్సిన బృహత్తర బాధ్యత అయితే సందీప్ మీద ఉందని అంటున్నారు.

# తొలి అడుగులోనే అగ్నిపరీక్ష.. బొత్స కూతురు పాస్ అవుతారా?



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయ వారసుల ఎంట్రీ ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. అందునా ఉద్దండ నేతల ఇళ్ల నుంచి వచ్చే కొత్త గళాలపై అందరి ఫోకస్ మరింత ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనూ సరిగ్గా అలాంటి ఆసక్తే నెలకొంది. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, రాజకీయాల్లో దశాబ్దాల అనుభవం ఉన్న బొత్స సత్యనారాయణ కుమార్తె బొత్స అనూష భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన వేళ.. ఆమెకు తొలి అడుగులోనే భారీ అగ్నిపరీక్ష ఎదురుకాబోతోంది.ఇటీవల జరిగిన జిల్లాల పునర్వ్యవస్థీకరణ, మండలాల మార్పుల నేపథ్యంలో విశాఖపట్నం జిల్లా పరిషత్ స్వరూపం పూర్తిగా మారిపోయింది. కొత్తగా ఏర్పాటైన పరిమిత మండలాల జెడ్పీలో ఎక్కువ భాగం భీమిలి నియోజకవర్గం పరిధిలోనే ఉండటం గమనార్హం. భీమిలి, ఆనందపురం, పద్మనాభం వంటి కీలక మండలాలతో పాటు పెందుర్తి పరిధి కూడా జెడ్పీ పరిధిలోకి రావడంతో.. ఇక్కడ రాజకీయ వ్యూహాలు తలకిందులవుతున్నాయి. బలం ఎక్కడుందో అక్కడే రాజకీయం నడవాల్సి ఉండటంతో, ప్రత్యక్ష యుద్ధానికి అధికార, విపక్షాలు రెడీ అవుతున్నాయి.

**కూటమి వ్యూహాలను ఎదుర్కోవడం సులువేనా?**
భీమిలి ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ కూటమికి క్షేత్రస్థాయిలో గట్టి పట్టుంది. ఈ నేపథ్యంలో కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను మాత్రమే కాకుండా, మూడు జెడ్పీటీసీ స్థానాలు, సుమారు యాభైకి పైగా ఎంపీటీసీ స్థానాలను గెలుచుకోవాల్సిన బాధ్యత అనూషపై ఉంది. జీవీఎంసీలో విలీనం కాగా మిగిలిన ఐదు డివిజన్లలోనూ సత్తా చాటాల్సిన పరిస్థితి. విశాఖ మేయర్ పీఠాన్ని దక్కించుకోవడానికి భీమిలి నుంచే బలమైన రాజకీయ పునాది అవసరం. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అంత సులువుగా లేవని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో ఇక్కడ అనుభవం ఉన్న సీనియర్ నేతలే కూటమి ఉధృతిని తట్టుకోలేక వెనకడుగు వేసిన దాఖలాలున్నాయి.అయితే రాజకీయాల్లో చాణక్యుడిగా పేరున్న బొత్స సత్యనారాయణ తన అనుభవంతో కూతురికి దిశానిర్దేశం చేయగలరు. కానీ ఆయన ఏకకాలంలో తన సొంత ప్రాంతమైన విజయనగరం జిల్లా రాజకీయాలను కూడా బ్యాలెన్స్ చేయాల్సి ఉంటుంది. ఎటుచూసినా సవాళ్లతో కూడుకున్న ఈ రాజకీయ రణరంగంలో బొత్స అనూష తన తొలి ప్రయత్నంలోనే ఏ మేర రాణిస్తారు? అనుభవజ్ఞులైన ప్రత్యర్థులను ధీటుగా ఎదుర్కొని పార్టీకి విజయాన్ని అందిస్తారా? లేదా? అనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# బీజేపీ టికెట్‌తో పోటీ చేయి.. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై మరో సంచలన ఆరోపణ..



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై.. ముఖ్యంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియతో పాటు ఎన్నికల నిర్వహణపై ప్రతిపక్షాల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్న తరుణంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ చుట్టూ తీవ్ర వివాదం ముసురుకుంది. ఆయన సివిల్ సర్వీస్‌లో ఉన్న సమయంలోనే ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరించారని.. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేయాల్సిందిగా తనను కోరారని కేరళ మాజీ చీఫ్ సెక్రటరీ జిజి థామ్సన్ చేసిన తాజా వ్యాఖ్యలు ప్రస్తుతం దేశ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలాన్ని రేపుతున్నాయి.జిజి థామ్సన్ వెల్లడించిన కథనం ప్రకారం.. ఈ కీలక సంభాషణ 2016లో ఢిల్లీకి ప్రయాణిస్తున్న ఒక విమానంలో జరిగింది. అప్పట్లో జ్ఞానేశ్ కుమార్ తో పాటు తాను కూడా ప్రభుత్వ సర్వీసులోనే ఉన్నామని ఆయన తెలిపారు. సంభాషణ సందర్భంగా పదవీ విరమణ తర్వాత తన భవిష్యత్ ప్రణాళికల గురించి జ్ఞానేశ్ కుమార్ అడిగి తెలుసుకున్నారని.. రాజకీయాల్లోకి రావడం మంచిదని సూచించారని చెప్పారు. ముఖ్యంగా 2019 లోక్‌సభ ఎన్నికల్లో కేరళలోని పథనంతిట్ట నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున బరిలోకి దిగాలని ప్రతిపాదించారని థామ్సన్ ఆరోపించారు. అక్కడ పోటీ చేసి గెలిస్తే ఎంపీగా మాత్రమే కాకుండా.. కేంద్ర మంత్రిగా కూడా ఎదిగే అవకాశాలు ఉంటాయని తనకు ఆశ చూపినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే తనకు రాజకీయాల్లోకి రావడానికి ఎలాంటి ఆసక్తి లేకపోవడంతో ఆ ప్రతిపాదనను అక్కడికక్కడే తిరస్కరించినట్లు తెలిపారు.

ఈ ఆరోపణలు వెలుగులోకి రావడంతో కాంగ్రెస్ అగ్రనేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక సివిల్ సర్వెంట్‌గా ఉంటూ అధికార పార్టీకి రాజకీయం చేసిన వ్యక్తిని ఇప్పుడు ఎన్నికల నిష్పక్షపాత 'అంపైర్'గా కూర్చోబెట్టారని రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఇది దేశంలో ప్రజాస్వామ్యాన్ని.. ఎన్నికల ప్రక్రియను భ్రష్టు పట్టించే ప్రత్యక్ష 'మ్యాచ్ ఫిక్సింగ్' అని ఆయన విమర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కూడా స్పందిస్తూ ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదనే అనుమానాలు బలపడుతున్నాయని.. ప్రజల అభిప్రాయానికి, వెలువడుతున్న ఫలితాలకు మధ్య స్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తోందని ఆరోపించారు.

ఇప్పటికే ఎన్నికల సంఘం అంతర్గత వ్యవహారాలు, నిర్ణయాలపై ఇతర కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషిలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన కథనాలు విపక్షాలకు ఆయుధంగా మారాయి. గతంలోనే 73 మంది రాజ్యసభ సభ్యులు ఆయనపై 'సాక్ష్యాధారాలతో కూడిన దుష్ప్రవర్తన' కింద తొలగింపు నోటీసు ఇవ్వగా.. ఇప్పుడు ఈ తాజా పరిణామాల నేపథ్యంలో ఆయనను పదవి నుంచి తొలగించేందుకు వీలుగా పార్లమెంటులో ఉమ్మడి ప్రతిపక్షాల తరఫున ఇంపీచ్‌మెంట్ నోటీసును సిద్ధం చేస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలుపుతున్నాయి.

మరోవైపు అంతర్గత చర్చల్లో అభిప్రాయ భేదాలు నమోదు కావడం సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమేనని ఎన్నికల సంఘం స్పష్టం చేస్తోంది. థామ్సన్ చేసిన ఆరోపణలు ఇప్పటివరకు కేవలం వ్యక్తిగత వాదనలుగానే ఉన్నాయని.. దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక లేదా స్వతంత్ర ఆధారాలు బయటకు రాలేదని తెలుస్తోంది. ఈ వ్యవహారంపై ప్రధాన ఎన్నికల కమిషనర్ నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉంది. ఒక రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిపై సివిల్ సర్వీస్ కాలం నాటి రాజకీయ బంధాల ఆరోపణలు రావడం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తోంది.

# విరాట్, గిల్ సెంచరీలు.. విండీస్‌పై భారత్ ఘన విజయం



వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో టీమ్ఇండియా అదరగొట్టింది. తిరువనంతపురం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 295 పరుగులు చేసింది. ఓపెనర్ జస్టిన్ గ్రీవ్స్ 101 పరుగులతో సెంచరీ సాధించగా.. జాన్ కాంప్‌బెల్ 62, అమిర్ జంగో 58 పరుగులతో రాణించారు. భారత్ బౌలర్లలో కుల్దీప్ యాదవ్ నాలుగు వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. 296 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ మంచి ఆరంభం అందించారు. రోహిత్ 32 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ.. గిల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. గిల్, విరాట్ కలిసి విండీస్ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. గిల్ 108 బంతుల్లో 110 పరుగులు చేసి సెంచరీ సాధించాడు. విరాట్ కోహ్లీ మరింత దూకుడుగా ఆడి 88 బంతుల్లో 139 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 9 సిక్సర్లు ఉన్నాయి. విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్‌లో మరో అరుదైన ఘనతను కూడా సాధించాడు. వన్డేల్లో 15 వేల పరుగులు పూర్తి చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ మైలురాయిని అందుకున్న ఆటగాడిగా రికార్డులోకి ఎక్కాడు. భారత్ కేవలం 41.4 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి 300 పరుగులు సాధించింది. విరాట్‌తో పాటు రుతురాజ్ గైక్వాడ్ 13 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. గిల్, విరాట్ సెంచరీలతో భారత్ అలవోకగా విజయాన్ని అందుకుంది.

# నేడు ఆఫ్ఘనిస్తాన్‌తో క్వార్టర్ ఫైనల్.. భారత్ మ్యాచ్‌కు భారీ వర్షం ముప్పు!



**హైదరాబాద్ పెన్ పవర్:** జపాన్ లోని నిస్సిన్ వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడలు 2026 2026)లో గోల్డ్ మెడల్ ను నిలబెట్టుకోవడానికి బరిలోకి దిగుతున్న భారత క్రికెట్ జట్టు కు తొలి మ్యాచ్ కి ముందే వర్షం రూపంలో పెద్ద గండం ఎదురైంది. సోమవారం (సోమవారం, సెప్టెంబర్ 28) కొరోగి స్పోర్ట్స్ పార్క్ లో ఆఫ్ఘనిస్తాన్ తో జరగనున్న కీలకమైన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌పై వర్షం ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉంది.

**మ్యాచ్ కి వర్షం అడ్డంకి:**

ఉదయం 10 గంటలకి (జపాన్ లోకల్ సమయం, మధ్యాహ్నం 14:00 గంటలకు) ప్రారంభం కావాల్సిన ఈ మ్యాచ్‌కు వాతావరణం సహకరించేలా కనిపించడం లేదు. ప్రముఖ వాతావరణ సంస్థ ఆక్యూవెదర్ నివేదిక ప్రకారం, మ్యాచ్ ప్రారంభ సమయంలో వర్షం కురిసే అవకాశం ఏకంగా 70 శాతంగా ఉంది. అంతేకాకుండా మేఘావృతం 97 శాతంగా ఉంటుందని అంచనా వేశారు. ఇక సాయంత్రం సమయంలో పరిస్థితి మరింత దిగజారి, వర్షపాతం 100 శాతానికి, మేఘావృతం 99 శాతానికి చేరుకునే ప్రమాదం ఉంది.

**మ్యాచ్ రద్దయితే ఏంటి పరిస్థితి:**

ఒకవేళ వరుణుడి ప్రభావంతో మ్యాచ్ పూర్తిగా రద్దయితే, టోర్నమెంట్ నిబంధనల ప్రకారం మెన్ ఇన్ బ్లూ జట్టుకే పూర్తి లాభం చేకూరనుంది. హయ్యర్ సీడింగ్ కారణంగా భారత జట్టు నేరుగా సెమీఫైనల్స్ లోకి దూసుకెళ్తుంది. ఇరు జట్ల మధ్య ఇప్పటివరకు జరిగిన 13 టీ20 మ్యాచ్‌లలో భారత్ 12 సార్లు విజయం సాధించగా, ఒకటి రద్దయింది. ఇటీవల జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను కూడా భారత్ 3--0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది.

**పరిస్థితులు ఏవైనా సరే, మేము సిద్ధంగా ఉన్నాం: శ్రేయస్**

వాతావరణం ఎలా ఉన్నప్పటికీ, తాము ఒక ప్రొఫెషనల్స్ బృందం, ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు మానసికంగా సిద్ధమయ్యామని భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ స్పష్టం చేశారు. మ్యాచ్‌కు ముందు మీడియాతో మాట్లాడుతూ.. అవును, వర్షం పడే అవకాశం ఉంది.. అయితే దానిని మేము ఒక కారణంగా చూపలేం, ఇలాంటి అడ్డంకులు వస్తూనే ఉంటాయి. పరిస్థితి ఏదైనా సరే మేము మానసికంగా సిద్ధంగా ఉన్నాం, రేపటి మ్యాచ్‌లో వీలైనంత త్వరగా పరిస్థితులకు అలవాటు పడతామని పేర్కొన్నాడు.

# ఆసియా గేమ్స్?లో భారత్ సత్తా.. స్క్వాష్‌లో అనాహత్, అభయ్ సింగ్‌లకు సిల్వర్ మెడల్స్!






**హైదరాబాద్ పెన్ పవర్:** జపాన్ వేదికగా జరుగుతున్న 2026 ఆసియా క్రీడలలో భారత స్క్వాష్ క్రీడాకారులు అద్భుత పోరాటపటిమ కనబరిచారు. పతకాల పట్టికలో ఇండియా తరఫున స్వర్ణాలు సాధించాలన్న వారి కల చివరి మెట్టుపై చేదిరిపోయింది. మహిళల, పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో బరిలోకి దిగిన యువ సంచలనం అహనాత్ సింగ్, సీనియర్ ప్లేయర్ అభయ్ సింగ్ హోరాహోరీగా పోరాడినప్పటికీ రజత పతకాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

**స్వర్ణం కోల్పోయిన అహనాత్ సింగ్:**

మహిళల స్క్వాష్ సింగిల్స్ ఫైనల్‌లో భారత్ తరఫున బరిలోకి దిగిన యువ క్రీడాకారిణి అహనాత్ సింగ్ మలేషియాకు చెందిన స్టార్ ప్లేయర్ శివసంగరి సుబ్రమణియంతో తలపడింది. కేవలం 27 నిమిషాల పాటు కొనసాగిన ఈ పోరులో అహనాత్ 0--3 తేడాతో ఓడిపోయింది. తొలి రెండు గేమ్‌లను 4--11, 4--11 తో కోల్పోయిన అహనాత్.. మూడో గేమ్‌లో కొంత పోటీనిచ్చినప్పటికీ 7--11 తేడాతో వెనుకంజ వేసి సిల్వర్ తోనే సరిపెట్టుకుంది.

**చరిత్ర సృష్టించిన అభయ్ సింగ్:**

పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో భారత నంబర్ వన్ అథ్లెట్ అభయ్ సింగ్ మలేషియాకు చెందిన ప్రపంచ 17వ ర్యాంక్ ప్లేయర్ ఎయిన్ యో చేతిలో 9-11, 5-11, 5-11 తేడాతో పోరాడి ఓడిపోయాడు. ఈ ఓటమితో అభయ్ సిల్వర్ పతకం సాధించినప్పటికీ, 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించే సువర్ణావకాశాన్ని తృటిలో కోల్పోయాడు (స్వర్ణం గెలిచిన వారికి ఒలింపిక్స్ బెర్త్ లభిస్తుంది). కానీ, దిగ్గజ క్రీడాకారుడు సౌరవ్ ఘోషల్ తర్వాత ఆసియా క్రీడల సింగిల్స్ ఫైనల్ చేరిన రెండో భారత మెన్స్ ప్లేయర్ గా అభయ్ సింగ్ రికార్డు సృష్టించాడు. అర్జున అవార్డు గ్రహీత అయిన అభయ్.. ఈ ఏడాది అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ ఈ పతకాన్ని సాధించడం విశేషం.

**32కి చేరిన భారత్ పతకాల సంఖ్య:**

ఈ రెండు రజత పతకాలతో భారత్ పతకాల పట్టిక మరింత బలపడింది. ప్రస్తుత ఆసియా క్రీడలలో భారత్ సాధించిన మొత్తం పతకాల సంఖ్య 32కి చేరింది. ఇందులో 4 స్వర్ణాలు, 14 రజతాలు, 14 కాంస్య పతకాలు ఉన్నాయి. పతకాల వేటలో టీమిండియా అథ్లెట్లు అలుపెరుగని పోరాటం కొనసాగిస్తున్నారు.



# దిగ్గజాల వల్ల కాలేదు.. రావిపూడితో అవుతుందా?





సీనియర్ హీరోలు చిరంజీవి, నాగార్జున కలిసి సినిమా చేస్తే ఎలా ఉంటుంది.. ఆ ఆలోచన టాలీవుడ్ లో కొత్తదేమీ కాదు. కొన్నేళ్లుగా ఆ ఇద్దరు స్టార్ హీరోల కాంబోపై చర్చ జరుగుతూనే ఉంది. గతంలో ఏకంగా ఇద్దరు సీనియర్ డైరెక్టర్లు ట్రై చేసినా ఆ కాంబినేషన్ పట్టాలెక్కలేదు. ఇప్పుడు కొంతకాలంగా జరుగుతున్న మల్టీస్టారర్ ప్రచారానికి సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి పేరు యాడ్ కావడంతో మరోసారి ఇంట్రెస్ట్ మొదలైంది. నిజానికి చిరంజీవి, నాగార్జున ఇద్దరూ కొన్నేళ్లుగా టాలీవుడ్ లో టాప్ హీరోలుగా కొనసాగుతున్నారు. పర్సనల్ గా కూడా మంచి ఫ్రెండ్స్. ఒకరి సినిమాలను మరొకరు అభినందించుకోవడం, ఫ్యామిలీ ఈవెంట్స్ లో కలుసుకోవడం చూస్తూనే ఉంటాం. కానీ స్క్రీన్ పై మాత్రం ఇద్దరూ కలిసి కనిపించలేదు. ఆ కోరిక ఎప్పటికైనా తీరుతుందా అని అభిమానులు ఎదురుచూస్తూనే ఉన్నారు.

యితే ఆ కాంబో కోసం మొదటి ప్రయత్నం దర్శకుడు ఈవీవీ సత్యనారాయణ టైమ్ లో జరిగింది. చిరంజీవితో అల్లుడా మజాకా, నాగార్జునతో హలో బ్రదర్ వంటి సినిమాలు చేసిన ఈవీవీ.. ఇద్దరినీ కలిపి మల్టీస్టారర్ చేయాలనే ఆలోచన చేశారు. అప్పట్లో ఆ ప్రాజెక్టుపై చర్చలు జరిగినా సినిమా మాత్రం ముందుకు వెళ్లలేదు. ఆ తర్వాత మరోసారి ఆ కాంబినేషన్ కు ట్రై చేశారు దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు. ఈసారి విషయం కాస్త ముందుకెళ్లింది. స్టోరీ రెడీ అయింది. చిరంజీవి, నాగార్జున ఇద్దరూ నటించేందుకు ఓకే చెప్పారు. షూటింగ్ మొదలై కొన్ని కీలక సీన్స్ ను షూట్ చేసినట్లు సమాచారం. అయితే కథ చిరు రోల్ కు పూర్తిగా సరిపోదనే అభిప్రాయంతో రాఘవేంద్రరావే ఆ ప్రాజెక్టును ఆపేశారు. దీంతో మరోసారి చిరు-నాగ్ మల్టీస్టారర్ కలగానే మిగిలింది. ఇప్పుడు ఇన్నేళ్ల తర్వాత అదే కాంబోపై మళ్లీ ప్రచారం జరుగుతోంది. కొంతకాలంగా చిరంజీవి, నాగార్జునతో రావిపూడి మల్టీస్టారర్ చేయబోతున్నారని సోషల్ మీడియాలో వార్త చక్కర్లు కొడుతున్నాయి. అయితే రావిపూడికి సీనియర్ హీరోలతో పనిచేసిన ఎక్స్పీరియన్స్ ఉంది. వెంకటేష్ తో ఎఫ్2, ఎఫ్3, సంక్రాంతికి వస్తున్నాం వంటి సినిమాలు చేశారు. బాలకృష్ణతో భగవంత్ కేసరి మూవీ తెరకెక్కించారు. ఇటీవల చిరంజీవితో మన శంకర వరప్రసాద్ గారు మూవీ చేశారు. అందుకే నాగార్జునతో సినిమా చేయాలనే కోరిక తనకు ఉందని అనిల్ గతంలోనే చెప్పిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు నాగార్జునతో అనిల్ రావిపూడి చేయబోయే ప్రాజెక్టులో చిరంజీవిని కూడా భాగం చేయాలనే ఆలోచన ఆయనకు ఉందట. డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణంలో ఆ మల్టీస్టారర్ తెరకెక్కుతుందని, 2028 సంక్రాంతి రిలీజ్ ను టార్గెట్ చేస్తున్నారనే ప్రచారం కూడా ఉంది. అయితే ఇప్పటివరకు దీనిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ రాలేదు. కాబట్టి ఇది ప్రస్తుతానికి రూమర్ మాత్రమే. కానీ గతంలో ఈవీవీ, రాఘవేంద్రరావు వంటి దిగ్గజ దర్శకులు ప్రయత్నించి పూర్తి చేయలేకపోయిన చిరు- నాగ్ కాంబినేషన్.. ఇప్పుడు అనిల్ రావిపూడి చేతుల్లోకి వస్తుందనే వార్త మాత్రం అభిమానుల్లో ఇంట్రెస్ట్ పెంచుతోంది. నిజంగా ఈసారి ఆ కాంబో పాజిబుల్ అవుతుందా అనేది అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com